

గణపతికి ఘనంగా పూజలు

విఘ్నాలను తొలగిస్తూ తొలిపూజలు అందుకునే గణనాథుడు శుక్రవారం జిల్లాలోని వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరాడు. గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాలను విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యికి పైగా భారీ గణనాథుల ప్రతిమలను మండపాలలో ప్రతిష్ఠించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి.

ప్రత్యేక చిత్రమాలిక మధ్యపేజీల్లో

ఈనాడు
రాజన్న సిరిసిల్ల

ఆదివారం 27 ఆగస్టు 2017 | 16 పేజీలు





మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్; పాల్గొన్న రైతులు, ప్రజాప్రతినిధులు

పర్యావరణ అనుమతికి ఏకగ్రీవ ఆమోదం

కాంగ్రెస్, తెదేపా నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సిరిసిల్ల, గంభీరావుపేట, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చేపడుతున్న 9, 10, 11, 12 ప్యాకేజీల నిర్మాణాలకు పర్యావరణ అనుమతులపై శనివారం గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ పాఠశాలలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులకు అధికార తెరాస పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో మాత్రమే ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నారని కాంగ్రెస్, తెదేపా నాయకులు ఆందోళనకు దిగడంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రజల నుంచి పూర్తిస్థాయిలో అభిప్రాయాలు తెలియజేయని పరిస్థితిలో జిల్లా కేంద్రానికి దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చేశారని పలువురు భూనిర్వాసితుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. కోనరావుపేట, ఇల్లంతకుంట మండల్లాలోని మల్కపేట, అనంతగిరి రిజర్వాయర్ల పరిధిలో ముంపునకు గురవుతున్న రైతులకు ఏమేరకు పరిహారం అందజేస్తారనే విషయాన్ని ప్రభుత్వం నేటికి తేల్చలేదని సభలో పలువురు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ కేవలం పర్యావరణంపై ఏర్పాటు చేసిందని వివరించారు. ప్యాకేజీలలో నిర్మాణం వల్ల ఏమైనా పర్యావరణ అభ్యంతరాలు ఉంటేనే తెలియజేయాలని ఆయన రైతులకు సూచించారు. దీంతో దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులంటే తెలియని మెట్టప్రాంతానికి ప్రాజెక్టులు రావడం స్వాగతిస్తున్నామని సభకు వచ్చిన ప్రజాప్రతినిధులు, రైతులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆంగీకరిస్తున్నట్లు ఆమోదం తెలిపారు.

అంతర్జాలంలో అభిప్రాయాల నివేదిక

నర్మాలలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎస్ఈ వేణు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోకి వచ్చే కాళేశ్వరం, 9, 10, 11, 12 ప్యాకేజీల స్వరూపం, మండలాల ఆయకట్టు భూముల వివరాల నివేదికను చదివి వినిపించారు. జిల్లా సంయుక్త పాలనాధికారి యాస్మిన్‌బాషా మాట్లాడుతూ ప్యాకేజీల నిర్మాణంలో భాగంగా చేపడుతున్న కాల్వలకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించిన వారమవుతామని తెలిపారు. కాల్వల నిర్మాణంలో ఒక్క చెట్టుకోల్పోతే దానికి ప్రతిగా 10 మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన అనంత రెడ్డి అనే రైతు ప్రజాభిప్రాయ సేకరణపై 30 రోజుల ముందు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. పంచాయతీల్లో ఉంచిన పర్యావరణ అభిప్రాయ సేకరణ ప్రతులు తెలుగులో ఎందుకు ఉంచలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై కాళేశ్వరం 9వ ప్యాకేజీ ఈఈ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అన్ని పంచాయతీల నోటీసు బోర్డుల్లో సమాచారం ముందుగానే ఉంచామని తెలిపారు. ప్రభుత్వం జీవో ప్రకారం ప్రస్తుతం మిగతా 2లో..

రాజన్నకు లక్ష్మీకటాక్షం

- నెల రోజులకు రూ. 4.08 కోట్ల ఆదాయం
- శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకున్న పది లక్షల మంది భక్తులు



వేములవాడ, న్యూస్‌టుడే

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పవిత్ర మాసం కావడంతో శివుడికి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. గత శ్రావణమాసంలో కంటే ఎక్కువగా భక్తులు రావడంతో ఆలయ పరిసరాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. పట్టణంలోని వీధులన్నీ భక్తులతో సందడిగా మారాయి. ఆలయానికి కూడా రూ.కోట్లలో ఆదాయం వచ్చింది.

రాజన్న సన్నిధికి శ్రావణమాసం సందర్భంగా భక్తులు దర్శనాలకు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసంలోని మూడో సోమవారం ఒక్క రోజునే లక్షాయాభై వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామి దర్శనం కోసం ఆరుగంటల సమయం క్యూలైన్లల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పవిత్రమాసంలో శివుడికి పూజలు నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్న నమ్మకంతో భక్తులు దర్శనాలకు బారులు తీరారు. ఆలయంలో ప్రతి సోమవారం, శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహాలింగార్చనలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. శ్రావణమాసంలో పది లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మిగతా 2లో..

లోపలి పేజీల్లో

పర్యావరణ అనుమతికి ఏకగ్రీవ ఆమోదం



కాంగ్రెస్, తెదేపా నాయకులను వాహనంలో తరలిస్తున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి) జరుగుతున్న పనులు తాగు, సాగునీటి అవసరాలకు కాబట్టి నిర్మాణం పూర్తయ్యేలోపు అనుమతులు తీసుకునే వెసలుబాటు ఉన్నట్లు తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలికి 70 మంది సభ్యులు తమ అభిప్రాయాలను ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి నివేదికను అంతర్జాలంలో పొందు పర్చుతామని పర్యావరణ నియంత్రణ మండలి ఈఈ రవిదాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి యాస్మిన్ బాషా, కాళేశ్వరం ప్రాజెక్టు ఎస్ఈ వేణు, పలు మండలాల ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

దీర్ఘకాలిక ప్రయోజనాలే ముఖ్యం

- రాచర్ల వెంకన్న, ప్రభుత్వ ఉపాధ్యాయుడు



జిల్లాలో చేపడుతున్న కాళేశ్వరం నాలుగు ప్యాకేజీలతో కేవలం కొద్దిపాటి సాగుభూములు మాత్రమే కోల్పోతున్నాం. కానీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సాగునీటి ప్రాజెక్టులు రావడంతో జిల్లా ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయి. అందరం ఆమోదం తెలిపితే ముందు తరాలకు మంచి భవిష్యత్తును అందించిన వారమవుతాం.

బీడు భూములు పచ్చని పంటపొలాలుగా మారుతాయి

దోర్నాల లక్ష్మారెడ్డి, సెస్ ఛైర్మన్



ఎన్నో ఏళ్లుగా సాగుకు నోచుకోని బీడు భూములు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చేపడుతున్న ప్యాకేజీలతో నీటి తడులు అంది పచ్చని పొలాలుగా మారుతాయి. దీంతో పరోక్షంగా పర్యావరణం మరింత పెరిగే అవకాశాలున్నాయి. జిల్లాలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగడంతోపాటు దానికి అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది.

కరవును రూపుమాపడమే లక్ష్యం

కొండూరి రవీందర్‌రావు, టెస్కాబ్ ఛైర్మన్



ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలో గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. అపర భగీరథునిగా పేరుపొందిన ముఖ్యమంత్రి కేసీఆర్ సాగు, తాగునీటి ఇబ్బందులు తీర్చడానికి కృషి చేస్తున్నారు. జిల్లాలో నాలుగు ప్యాకేజీల నిర్మాణం పూర్తయితే జిల్లాలో కరవుఛాయలు ఉండవు.

వలసలు దూరం

- చిక్కాల రామారావు, సెస్ మాజీ డైరెక్టర్



సాగునీరు లేక జిల్లాలోని యువత ఎడారి ప్రాంతాలకు వసలు వెళ్లే రోజులు దూరంకానున్నాయి. ప్రతి పక్షాలు సృష్టిస్తున్న అడ్డంకులను తొలగించుకుని జిల్లాను సిరుల జిల్లాగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషికి అందరూ ఆమోదం తెలపాల్సిన అవసరం ఉంది.

ఆకృతి మార్పుతోనే ప్రయోజనాలు

- వెంకటరమణారావు, నీటిపారుదలశాఖ విశ్రాంత సీఈ



2007-08లో రూపొందించిన ప్రాజెక్టుల ఆకృతిలో మార్పులు తీసుకురావడం ఎంతో ప్రయోజనం. అప్పుడు రూపొందించిన నమూనాలతో కేవలం ఒక్క పంటకు మాత్రమే సాగునీరందేలా ఉన్నాయి. ప్రస్తుతం రెండు పంటలకు సరిపడా సాగునీరందించేలా ప్రాజెక్టుల ఆకృతిని రూపొందించామని తెలిపారు. పునరుజ్జీవ పథకంలో ప్రాణహిత, గోదావరిలోని మూడోవంతు నీటిని సద్వినియోగం చేసుకోవడమే లక్ష్యం. రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టుల నిర్మాణాలను స్వాగతించాల్సిన అవసరం ఉంది.

దశాబ్దాల నాటి స్వప్నం సాకారమవుతుంది

పల్లం అన్నపూర్ణ, కోనరావుపేట జడ్పీటీసీ సభ్యురాలు



గోదావరి జలాలను మెట్ట ప్రాంతమైన సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు తీసుకురావాలనే స్వప్నం నెరవేరే సమయం ఆసన్నమైంది. మల్కపేట రిజర్వాయర్ నిర్మాణానికి గ్రామంలోని రైతులందరిని ఎమ్మెల్యే రమేశ్‌బాబు సమక్షంలో ఏకపక్షంగా ఒప్పించాం. 9వ ప్యాకేజీతో గొలుసుకట్టు చెరువులతో బీడుభూములు సస్యశ్యామలం కానున్నాయి.

రాజన్నకు లక్ష్మీకటాక్షం

(మొదటి పేజీ తరువాయి) ఆలయ అధికారులు పేర్కొంటున్నారు.


గత ఏడాది కంటే రూ.10 లక్షలు ఎక్కువ

శ్రావణమాసం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి ఆదాయం రూ. 4.05 కోట్లు చేకూరింది. ఆలయంలోని వివిధ విభాగాల నుంచి ఆదాయం సమకూరింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులు భారీగా కానుకలు సమర్పించుకున్నారు. హుండీల ద్వారా రూ. 1.43 కోట్ల ఆదాయం వచ్చింది. కోడెమొక్కుల ద్వారా రూ. 65.14 లక్షలు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 61.74 లక్షలు, కళ్యాణ టిక్కెట్ల అమ్మకాల ద్వారా రూ. 12.94 లక్షలు, వసతి గదుల ద్వారా రూ. 17.95 లక్షలు, ఇతర విభాగాలు, అనుబంధ ఆలయాల నుంచి రూ. 1.05 కోట్ల ఆదాయం సమకూరింది. గత శ్రావణమాసంలో రూ. 3.95 కోట్లు వచ్చింది. గతంలో హుండీల ద్వారా రూ.1.26 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది శ్రావణంలో కంటే ఈ ఏడాది ఆదాయం రూ.10 లక్షలు పెరిగింది.

సౌకర్యాలు మెరుగుపరిచాం

- దూస రాజేశ్వర్, ఈవో, వేములవాడ ఆలయం

శ్రావణమాసంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు గతంలో కంటే ఈసారి మెరుగైన సౌకర్యాలు అందించాం. తాగునీరు, మరుగుదొడ్ల వసతుల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. భక్తులకు స్వామివారి దర్శనం ఆలస్యం కాకుండా గర్భగుడి దర్శనాలు రద్దు చేసి శీఘ్రదర్శనం అమలు పరిచాం. ప్రధానాలయంలో రెండు వరుసల్లో దర్శనానికి అనుమతించాం.



శిబిరంలో కూర్చొని, మద్దతు తెలుపుతున్న మహేందర్‌రెడ్డి

దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, నేరెళ్ల సంఘటన అందుకు అద్దం పట్టిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం సమీపంలో 'మా భూములు మాకే కావాలి' అంటూ గొల్లపల్లికి చెందిన ఎస్సీలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు శిబిరాన్ని సందర్శించి, దీక్షకు తమ మద్దతు తెలిపారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పేరుతో గతంలో దళితులకు ఇచ్చిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీన పర్చుకోవడం శోచనీయమన్నారు. సర్కారు భూమిని కొనుగోలు చేసి, అందులో రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణాపై ఉన్న ప్రేమను రహదారి ప్రమాదాల్లో చనిపోయిన వారిపై చూపడం లేదని ఎద్దేవా చేశారు. తమ ప్రాంతం నుంచి ఇసుక లారీలను నడపవద్దని పేర్కొంటూ ఆందోళనకు దిగిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్పీపై చర్యలు తీసుకోకుండా లద్దాఖ్‌కు పంపించడం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యుడైన ఎస్పీని సస్పెండ్ చేసే వరకు ఆందోళనను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొల్లపల్లి దళితులకు ఇచ్చిన భూములను వారికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, భాజపా దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, బసపా రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, కానపురం లక్ష్మణ్, నర్సయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజాన్ని జాగృతం చేయాలి

బసపా రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బాలయ్య

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: బహుజన సమాజాన్ని రాజకీయంగా జాగృతం చేయడానికి కార్యకర్తలు ముందుండాలని బసపా రాష్ట్ర అధ్యక్షుడు మంథాపురం బాలయ్య పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు చర్చా మండలిలో చందనగిరి గోపాల్ అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. అంతకుముందు దళితుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. కార్యకర్తలతో ద్విచక్రవాహన ర్యాలీ తీశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాలయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో కీలకంగా ఉన్న మంత్రి కేటీఆర్ సహజ వనరులను తమ కుటుంబీకులు, పార్టీకి దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేయిస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పాలకులకు పాలేర్లుగా మారిన పోలీసులు ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు సామాన్యులను లాఠీలతో చితకబాదారన్నారు. థర్డ్ డిగ్రీతో ప్రజలను చంపే ప్రయత్నం చేసిన ఎస్పీని కాపాడేందుకు అధికార పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. గొల్లపల్లికి చెందిన ఎస్సీల భూములను లాక్కునేందుకు తన శక్తినంతా ఉపయోగిస్తోందని ఎద్దేవా చేశారు. నాయకులు మాతంగి అశోక్, ఎనగందుల వెంకన్న, పిట్టల భూమేశ్, అంకని భాను, మల్యాల రమేశ్, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి సామాజిక వర్గంపై వివక్ష

చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి



గొల్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీలక్ష్మి, నాయకులు

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడుస్తున్నా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని చాకలి సామాజిక వర్గం వారు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గత నెల 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సమితి మహాప్రస్థానం పాదయాత్ర శనివారం ఎల్లారెడ్డిపేట మండలానికి చేరుకుంది. అంబేడ్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ... దేశంలోని 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో చాకళ్లు ఎస్సీ జాబితాలో ఉన్నారని, ఇతర 11 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓబీసీ కేటగిరీలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే వర్షాకాల శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని డిమాండ్ చేశారు. 1984లో విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం మిగితా రాష్ట్రాల్లో చాకలివాళ్లకు ఎస్సీ జాబితాలో చోటు కల్పించాలని కోరారు. తెలంగాణ సాధనలో వీరోచితంగా పోరాడిన వీరు విద్య, ఉద్యోగావకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.250 కోట్ల హామీని సర్కారు నిలబెట్టుకోలేకపోయిందని ఆరోపించారు. ఎక్కడా కూడా కార్పొరేషన్‌కు పైసా అందలేదన్నారు. ఇప్పటివరకు రజక సహకార సంస్థ పాలకవర్గాన్ని నియమించకపోవడం శోచనీయమన్నారు. ఆధునిక పరికరాల పేరిట సొసైటీలో 15 కుటుంబాలకు కలిపి ఒక యంత్రాన్ని ఇస్తామని పేర్కొనడం విడ్డూరమని చెప్పారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్న చాకళ్లకు ఒక్క ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడం వివక్షే అన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 22ను రాష్ట్ర సర్కారు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పేరును జనగాం జిల్లాకు పెట్టాలని కోరారు. ట్యాంకుబండుపై ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పి వర్ధంతి, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలన్నారు. వచ్చే నెల 13న హైదరాబాద్‌ని నిజాం కళాశాల మైదానంలో తలపెట్టిన భారీ బహిరంగ సభను మేధావులు, విద్యార్థులు, అన్ని పార్టీల నాయకులు తరలివచ్చి, విజయవంతం చేయాలని శ్రీలక్ష్మి కోరారు. నాయకులు పెద్దూరి కిష్టయ్య, దొమ్మాటి నర్సయ్య, కంచర్ల పర్శరాములు, భూపతి, కాసర్ల వెంకటేశం, అంజయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

మతాల మధ్య విభేదాలను సృష్టించే శక్తులపై అప్రమత్తం

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : మతాల మధ్య విభేదాలను సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులపై అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో మత విశ్వాసాలకు భంగం కలిగించేలా వచ్చే పోస్టులపై వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డలో కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో వివిధ మతాల విశ్వాసాలకు భంగం కలుగకుండా, విద్వేషాలు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గణేష్, బక్రీద్ పండుగల సందర్భంగా ప్రతి ప్రాంతంలో రేయింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ ప్రకటన ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధి పనుల ద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్షణ చర్యలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. మహమూద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏసీపీ జె. రామారావు, రెండో ఠాణా సీఐ మహేష్ గౌడ్, కార్పొరేటర్లు బుచ్చిరెడ్డి, రమణ, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు



వేములవాడ

రాజరాజేశ్వర- లై
శివరామకృష్ణ- జయ జానకి నాయక

సిరిసిల్ల

విమల - ఆనందోబ్రహ్మ
నటరాజ్- జయ జానకీ నాయక
లక్ష్మీ- అర్జున్‌రెడ్డి

కొత్తగా 5 వ్యవసాయ డివిజన్లు

- ఉమ్మడి జిల్లాలో మండలాల పెంపు దృష్ట్యా నిర్ణయం
- కొత్త మండలాలకు ఏవోల నియామకం
- ఉత్తర్వులో స్పష్టత లోపం.. అధికారుల్లో అయోమయం

న్యూస్‌టుడే, కలెక్టరేట్(కరీంనగర్)

వ్యవసాయ శాఖపై రాష్ట్ర ప్రభుత్వం నిశిత దృష్టి సారించింది. ఎకరాకు రూ.8వేల పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించిన దరిమిలా భూ రీసర్వేకు చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం దృష్ట్యా కొత్త వ్యవసాయ డివిజన్లను తెరపైకి తెచ్చింది. ఇప్పటికే జిల్లాల విభజన, కొత్త మండలాలు ఏర్పాటు చేయగా నూతన వ్యవసాయ డివిజన్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయిలో 125 మండలాలు కొత్తగా ఏర్పడగా వాటి సంఖ్య నేపథ్యంలో కొత్త డివిజన్లు అనివార్యమయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మల్యాల, రామగుండం, ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్, మెట్‌పల్లి కేంద్రాలను వ్యవసాయ డివిజన్లుగా మార్చుతూ ఆదేశాలు జారీ చేసింది. సదరు డివిజన్లకు ఏడీఏలను నియమించగా కొత్త మండలాలకు మండల వ్యవసాయాధికారులను (ఓడి)గా కేటాయిస్తూ నిర్దేశించింది. ఆయా డివిజన్లకు ఏఏ మండలాలుంటాయి.. పూర్తిస్థాయి నియామకం కాకుండా పాత, కొత్త విధులను నిర్వహించాలని పేర్కొనడంతో అధికారుల్లో గందరగోళం నెలకొంది.

లూక్ అఫ్టర్ ఎలా సాధ్యం

కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రకటించిన వ్యవసాయ డివిజన్లతో పాటు కొత్త మండలాల్లో వ్యవసాయ అధికారుల నియామకం గందరగోళానికి దారితీస్తోంది. ఏడాదిన్నర కిందట కొత్త వ్యవసాయ డివిజన్ల ప్రకటన వెలువడినపుడు పూర్తిస్థాయి ఉత్తర్వులు వెలువడ్డాయి.



డివిజన్ కార్యాలయ సిబ్బందితో పాటు కార్యాలయాలు ఎక్కడన్నది స్పష్టంగా పేర్కొనగా ప్రస్తుతం జారీ అయిన ఉత్తర్వులో మాత్రం లూక్ అఫ్టర్ అంటూ జీవో విడుదలవడం అధికారులను అయోమయానికి గురి చేస్తోంది. అంటే ప్రస్తుతం నిర్వహించే విధులతో పాటు నూతనంగా అప్పగించిన విధులను నిర్వహించాలన్నది దాని సారాంశం. ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులతో కొత్తగా కేటాయించిన ప్రాంతంలో విధులు నిర్వహించాలంటే దూరం వంద కిలోమీటర్ల పైనే. కరీంనగర్ ఏడీ అంజనిని మెట్‌పల్లి ఏడీగా విధులు నిర్వహించాలంటే రాకపోకలకే సమయం సరిపోగా ఒక్క పనిచేసే అవకాశమే లేదు. పైగా అధికారాలు, వ్యవసాయ డివిజన్ పరిధి ఏంటీ, ఏ ఏ మండలాలు వీటి పరిధిలోకి వస్తాయన్నది స్పష్టం చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. వ్యవసాయ డివిజన్‌కు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు అటెండర్లుండాలి కానీ సదరు వివరాలే స్పష్టం చేయలేదు. ఏఓల పరిస్థితి అంతే జిల్లాకేంద్రాల్లో పనిచేస్తున్న ఏఓలను కొత్త మండలాల్లో విధులు కేటాయించగా రెండింటిని ఎలా నిర్వహిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

రైతు శిక్షణ, భూసార పరీక్షలు ఎలా..?

రైతు శిక్షణ, భూసార పరీక్షల కేంద్రాలను సమీప భవిష్యతులో మూసేస్తారా.. అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్లే సదరు విభాగాల్లోని అధికారులకు ఇతర స్థానాల్లో విధులు కేటాయించారని తెలుస్తోంది. జిల్లాల విభజన జరగ్గా రైతు శిక్షణ కేంద్రం మాత్రం ఉమ్మడి జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తోంది. రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణనివ్వడం, కాలానుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ శిక్షణనిస్తోంది. ఉత్తర్వుల్లో సదరు విభాగానికి సంబంధించి డీడీ తేజోవతి మినహా అందరినీ ఆయా ప్రాంతాలకు కేటాయించారు. ఏడీ స్థాయితో పాటు ఏవోలను వేర్వేరు ప్రాంతాల్లో నియమించారు. అలాగే భూసార పరీక్ష కేంద్రం ఉమ్మడి జిల్లాలో ఒకటే. . కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లో కొనసాగుతుండగా సదరు విభాగం పర్యవేక్షించే ఏడీ అంజనితో పాటు ఏవో అరవిందను ఇతర ప్రాంతంలో నియమించారు. ఇప్పటికే సదరు విభాగాల ప్రగతి అంతంతమాత్రంగా ఉంటుండగా తాజా పరిణామాలు వాటి ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కొత్త వ్యవసాయ డివిజన్లకు సంబంధించి ఉత్తర్వులు అందాయని, వాటి పరిధి ఏంటన్నది స్పష్టంగా పేర్కొనలేదని సదరు విభాగాల అధికారులు వివరించారు. మార్పులు, చేర్పులు ఉండొచ్చని భావిస్తున్నారు.

వ్యవసాయ డివిజన్లకు ఏడీఏల నియామకం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మండలాలు, వ్యవసాయ కమతాల ఆధారంగా వ్యవసాయ డివిజన్లను ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర కిందట నియోజకవర్గానికో వ్యవసాయ డివిజన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఏడీఏలను నియమించిన సంగతి తెలిసిందే. అయితే కొత్త మండలాలు పెరిగినందున రైతులకు సత్వర సేవలను అందించాలనే సదుద్దేశంతో మరిన్ని వ్యవసాయ డివిజన్లు ఉండాలని నిర్ణయించగా ఏడీఏలను నియమించారు. మల్యాల వ్యవసాయ డివిజన్‌కు జగిత్యాల వ్యవసాయ కార్యాలయంకు చెందిన జి.కల్పనను ఏడీఏగా నియమించగా తిమ్మాపూర్‌కు కరీంనగర్ ఎఫ్‌టీసీ ఏడీగా ఉన్న ప్రియదర్శిని, కరీంనగర్ జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏడీ ఎన్.అంజనిని మెట్‌పల్లికి, పెద్దపల్లి వ్యవసాయ కార్యాలయ ఏడీ ఆర్‌కె.శ్రీనివాసరాజును రామగుండం ఏడీ, హైదరాబాద్ కార్యాలయంకు చెందిన యం.చంద్రశేఖర్‌ను ఎల్లారెడ్డిపేటకు నియమించారు.

కొత్త మండలాలకు ఏఓలు వీరే

కరీంనగర్ ఎఫ్‌టీసీ ఏఓ బి.వినీలను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి మండల వ్యవసాయ అధికారిగా నియమించారు. అలాగే కరీంనగర్ భూసార పరీక్ష కేంద్రం ఏఓ వి.అరవిందను జగిత్యాల రూరల్ వ్యవసాయ అధికారిగా, కరీంనగర్ ఎఫ్‌టీసీ ఏఓ కె.శ్రీనివాస్‌రెడ్డిని జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల వ్యవసాయ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఎల్లంపల్లి జలాశయానికి పెరిగిన వరద



అంతర్గాం, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగింది. శనివారం ఉదయం 6 గంటలకు 5,774 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 6 గంటలకు 25,465 క్యూసెక్కులకు పెరిగింది. ఒక్కసారిగా జలాశయంలోకి వరద రాక పెరగడంతో ప్రాజెక్టులో నీటిమట్టం 145.10 మీటర్లకు పెరిగింది. అలాగే జలాశయంలో 12.8641 టి.ఎం.సి.ల నీరు నిల్వ ఉండగా ఔట్‌ఫ్లో 660 క్యూసెక్కులు ఉంది. కాగా శుక్రవారం కడెం ప్రాజెక్టు నుంచి ఒక గేటు ఎత్తి 5,200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఈ నీటితోపాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు ఎల్లంపల్లి జలాశయంలోకి వచ్చి చేరడంతో నీటి మట్టం పెరిగింది. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బూడిద వంద శాతం వినియోగానికి కృషి



సదస్సులో మాట్లాడుతున్న ఈడీ దిలీప్‌కుమార్‌దూబే

జ్యోతినగర్, న్యూస్‌టుడే: రామగుండం ఎన్టీపీసీ పరిశ్రమలో వెలువడుతున్న బూడిదను వంద శాతం వినియోగించేందుకు కృషి చేస్తున్నట్లు కార్యనిర్వాహక సంచాలకులు(ఈడీ) దిలీప్‌కుమార్ దూబే పేర్కొన్నారు. ఎన్టీపీసీ పర్యావరణ యాజమన్య విభాగం ఆధ్వర్యంలో బూడిద వినియోగదారుల సదస్సును టీటీఎస్‌లోని ఉద్యోగ వికాస కేంద్రంలో శనివారం నిర్వహించారు. సదస్సుకు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్ నుంచి బూడిద ఇటుకల తయారీ చిన్నతరహా పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఈడీ మాట్లాడుతూ విద్యుత్తు ఉత్పత్తితో వెలువడుతున్న బూడిద వినియోగంలో ఫ్లైయాష్ బ్రిక్స్ పరిశ్రమలకు తగిన సహాయ సహకారాలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం 89 శాతం బూడిదను వినియోగంలోకి తెచ్చామని, పర్యావరణ పరిరక్షణకు బూడిద వినియోగాన్ని నూరు శాతం తేవటానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. వివిధ పరిశ్రమలకు బూడిదను వెంటవెంటనే అందేలా రవాణా మార్గాలను మరిన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల రైలు ద్వారా కూడా బూడిదను పంపిచామన్నారు. సమీప ప్రాంత యువత మరిన్ని చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే తాము శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బూడిద ఇటుకల తయారీలో మెలకువలను బెంగళూరుకు చెందిన ఫారెస్ట్ ప్రెస్ మాచినేరీస్ ప్రైవేటు సంస్థ ఏరియా మేనేజర్ అతుల్‌కుమార్‌సింగ్ వివరించారు. 85 శాతం బూడిద, 9 శాతం సిమెంట్, 6 శాతం నీటిని వాడి తక్కువ బరువున్న ఇటుకలను తయారు చేయవచ్చన్నారు. లాభసాటిగా ఉన్న బూడిద ఇటుకల తయారీ ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామగుండం జీఎంలు ఎంఎన్.ప్రసాద్, రవీంద్ర, ఏకే.జైన్, రాజీవ్‌గుప్తా, లార్డ్, వైద్యాధికారిణి సశ్మితాడ్యాష్, పర్యావరణ విభాగం ఏజీఎం వై.ఎస్.గుప్తా, అధికారులు భవాని, వాసుదేవమూర్తి, క్రేచ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మధునాగేందర్, లక్ష్మణ్‌బాబు, రవీందర్ పాల్గొన్నారు.

సిరిసిల్ల

పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలి

సిరిసిల్ల(గ్రామీణం, న్యూస్‌టుడే : పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన మీజిల్స్, రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికీ తప్పకుండా టీకాలు వేయించాలని సర్పంచి పోచవేని గంగయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం సిరిసిల్ల మండలంలోని రగుడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆయన టీకాలను వేయించారు. తంగళ్లపల్లి వైద్యురాలు సుప్రియ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ ఉచిత వైద్య శిబిరాలు

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండల కేంద్రాల్లో ఫిజియోథెరపీ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు విలీన విద్యా ఉపాధ్యాయుడు రజనీకాంత్, ఫిజియోథెరపీ వైద్యుడు బి.రాజేశ్ శనివారం తెలిపారు. ప్రతి గురువారం ఎల్లారెడ్డిపేట, శుక్రవారం వీర్నపల్లి మండల వనరుల కేంద్రాల్లో శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. రెండు మండలాల్లోని 0-16 ఏళ్ల వయసు గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు.


బొప్పాపూర్‌లో పర్యావరణ గణపతి


ఎల్లారెడ్డిపేటలో చిత్రగుప్తుడి అవతారంలో విఘ్ననాథుడు


ముస్తాబాద్‌లో వినాయకుని వద్ద పూజలు...


గణపతులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

వీధివీధినా కొలువుదీరిన గణనాథులు

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: వినాయక చవితి వేడుకలు సిరిసిల్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. వీధి వీధిన యువ బృందాలు, భక్తులు సందడి చేశారు. మార్కెట్, మానేరు వాగు, బద్దం యెల్లారెడ్డి జెండా చౌరస్తా, గాంధీచౌక్ రద్దీగా మారాయి. కొనుగోలుదారులు పండ్లు, పూలు, పూజా సామగ్రి కొనుగోలు చేశారు. స్థానిక గాంధీనగర్ హనుమాన్ దేవాలయం, పురపాలక సంఘం ప్రాంతం, తదితర ప్రాంతాలలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజిస్తున్నారు.

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: స్థానిక గాంధీచౌక్ వద్ద "సిద్దార్థ అల్యూమినీ క్లబ్" ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఉచితంగా మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా అవగాహనా కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. మొత్తం 500 మట్టి వినాయకులను పంపిణీ చేశామన్నారు. ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలని కోరారు.


తంగళ్లపల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి: ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వీధివీధినా విద్యుత్తు దీపాలతో అలంకరించిన మంటపాల్లో విఘ్ననాథులు కొలువు దీరారు. ఆదిదేవుడి పూజకు అవసరమయ్యే పత్రులు, పండ్లు, పూల సేకరణ కోసం ప్రజలు వేకువజామునే గ్రామశివారులోకి వెళ్లి తీసుకువచ్చారు. బొప్పాపూర్‌లోని సత్యసాయి సేవా సమితి, రాచర్ల జాన్ పవర్స్ యువజన సంఘం, గొల్లపల్లిలోని పలు సంఘాల సభ్యులు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. అల్మాస్‌పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుబేరస్వామి మట్టి ప్రతిమలను స్థానికులకు అందజేశారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని మంటపాల్లో ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమలకు శనివారం పూజలు చేశారు. ఆయా గ్రామాల యూత్, కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

తంగళ్లపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు, యువజన సంఘాల ఆధ్వర్యంలో మంటపాలను ముస్తాబు చేసి, భక్తిశ్రద్ధలతో గణనాథులను ప్రతిష్ఠించారు.

గంభీరావుపేట: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయ చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాలు, కుల సంఘాల నాయకులు అందంగా అలంకరించిన మంటపాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని మాతృసేనా సంఘం నాయకులు మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.


సిరిసిల్లలో...


గంభీరావుపేటలో మట్టి వినాయకుడు


రద్దీగా మారిన వాగుకట్ట ప్రాంతం


గొల్లపల్లిలో శివలింగంపై మట్టి వినాయక విగ్రహం


ఎల్లారెడ్డిపేటలో మహారాజ రూపంలోని ఏకదంతుడి విగ్రహం


గణపతిని తీసుకెళ్తున్న చిన్నారి

చాకలి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

గంభీరావుపేట, న్యూస్‌టుడే: చాకలి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. 31 జిల్లాల మహాప్రస్థానంలో భాగంగా చాకలి చారిత్రక మహా పాదయాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రానికి శ్రీలక్ష్మి చేరుకున్నారు. రజక సంఘం నాయకులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రజకులు చాలా ఏళ్ల నుంచి బానిస బతుకులు బతుకుతున్నారని తెలిపారు. అవి తొలగిపోవాలంటే వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా రజకుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివక్షకు గురవుతున్నామని వాపోయారు. రజక సంఘం మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పాదయాత్ర చేస్తున్న రజకులు

'సీపీఎస్ చీకటి దినం' గోడపత్రుల ఆవిష్కరణ

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: స్థానిక శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సెప్టెంబరు 1 సీపీఎస్ ఉద్యోగుల చీకటి దినం గోడపత్రులను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ మాట్లాడుతూ... 2004 సెప్టెంబరు 1, సీపీఎస్ ఉద్యోగుల జీవితాలను అంధకారం చేసిందన్నారు. లక్షల మంది ఉపాధ్యాయులు దీని వల్ల అభద్రతా భావంతో బతుకుతున్నారని పేర్కొన్నారు. చనిపోయిన, పదవీ విరమణ చేసినవారి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయానికి నల్లబ్యాడ్జీలు ధరించి వేలాదిగా తరలి రావాలని కోరారు. టీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవిందర్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్, దయానంద్ తదితరులున్నారు.


గోడపత్రులను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వీర్నపల్లి : వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టీటీఎఫ్ నాయకులు 'సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినం' పేరిట గోడప్రతులను శనివారం ఆవిష్కరించారు. 2004 నుంచి అమల్లోకి వచ్చిన ఈ విధానాన్ని నిరసిస్తూ వచ్చే నెల 1న తలపెట్టిన జిల్లా కలెక్టరేట్‌ల ముందు మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఆ రోజును చీకటి దినంగా పరిగణిస్తూ సామూహిక సెలవు పెట్టాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ రద్దయ్యే వరకు ఉద్యమం చేయాలని పేర్కొన్నారు. మల్లికార్జున్, సంజీవ్, లక్ష్మణ్‌రావు, సుజాత, కదిరె శ్రీనివాస్, వేణుగోపాల్, సంతోష్‌రెడ్డి, శ్యామల, సునిత, రమేశ్ పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీ

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలోని హనుమాన్, శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు తీసి, లోనికి చొరబడ్డారు. హుండీలను ధ్వంసం చేసి, అందులోని నగదును అపహరించారు. ఒకే రోజు రెండు ఆలయాల్లో దొంగతనం జరగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. భక్తుల కానుకలను తస్కరించినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సిరిసిల్ల



30న మండల సర్వసభ్య సమావేశం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఈ నెల 30న ఎల్లారెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చిరంజీవి శనివారం తెలిపారు. ఎంపీపీ సుజాత అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై విజవయంతం చేయాలని ఆయన కోరారు.

బాల మంత్రులు... నాయకత్వ లక్షణాలు!

స్వచ్ఛ పాఠశాల, సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం ● బడి మాదే.. బాధ్యత మాదే అంటున్న మల్లారెడ్డిపేట విద్యార్థులు

మల్లారెడ్డిపేట (గంభీరావుపేట) న్యూస్‌టుడే: వీరంతా భావితరం విద్యార్థులు.. స్వచ్ఛ పాఠశాలలో భాగంగా బాల మంత్రి వర్గంలో మంత్రులుగా ఎంపికయ్యారు. బడి మాదే.. బాధ్యత మాదే అంటూ బడిలోని అన్ని విషయాలను వీరే పర్యవేక్షిస్తున్నారు మల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు. తమకు కేటాయించిన శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. ఉపాధ్యాయులు సూచించిన విషయాలను నేర్చుకొని, వాటిని అమలు చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్యం, మరగుదొడ్ల వినియోగం, పర్యావరణానికి సంబంధించి మొక్కలను పెంచడం వంటి వాటిపై దృష్టి సారిస్తున్నారు. బాల మంత్రులుగా వారి భాధ్యతలను నెరవేరుస్తూ వారి సహాయ మంత్రులకు నాయకత్వ లక్షణాలను నేర్పిస్తున్నారు. ప్రధాన మంత్రి, ఆరోగ్య, ఆహార, క్రీడలు, విద్యా, పర్యావరణ శాఖల మంత్రులతో పాటు వారి కింది శాఖలకు ఐదుగురు సహాయ మంత్రులను ఎన్నుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా బాల మంత్రులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.


పాఠశాల గ్రంథాలయం నుంచి పుస్తకాలు తీసుకుంటున్న విద్యార్థులు


బోర్డుపై సూక్తులు రాస్తున్న విద్యార్థిని

నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటున్నాం..

- ఇప్పకాయల నందిని, ప్రధాన మంత్రి.



మా పాఠశాలలో నలుగరు మంత్రులు, 16 మంది సహాయ మంత్రులతో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఇటీవల బడి అభివృద్ధి, స్వచ్ఛ పాఠశాలపై మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. అందులో పరిశుభ్రత, పర్యావరణం, ఆరోగ్యం, ఆహారం విషయాలపై చర్చించాం. ఉపాధ్యాయుల సూచనల మేరకు వారితో మాట్లాడుతన్న సమయంలో నాలో భయం పోయింది. ఇక్కడి నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటున్నాం. అందరికి నచ్చేలా అందరు మెచ్చేలా ఉండాలనేది నా ఆశయం. పాఠశాలను స్వచ్ఛంగా చేయటం కృషి చేస్తున్నాం.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో...

- అంబటి రాంబాబు, క్రమశిక్షణ మంత్రి.



ప్రతి విద్యార్థి సమరూప దుస్తులను దరించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రార్ధన సమయంలో క్రమశిక్షణతో ఉండేలా చూసుకుంటున్నాం. భోజన సమయంలో క్యూ పద్ధతిని పాటించడం, ఆటలు ఆడేటప్పుడు ప్రతి ఒక్కరూ వ్యాయమ ఉపాధ్యాయుడు చెప్పినట్లు చేయడం వంటి జాగ్రత్తలను తీసుకుంటున్నాం. క్రమశిక్షణతో ఉన్నవారు ఏదైనా సాధించగలరని ప్రతి మనిషికీ అది ముఖ్యమని మా ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ చెప్పారు. దాన్ని మేము పాటిస్తూ తోటి విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటయ్యేలా చేస్తున్నాం.

ఆరోగ్యమే మహాభాగ్యం...

- జక్కుల కల్యాణి, ఆహారశాఖ మంత్రి



ఆరోగ్యమే మహాభాగ్యం అని నమ్మిన మా మంత్రి వర్గం అందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. మధ్యాహ్నం వంటలు వండే సమయంలో బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులను ప్రతిరోజు పరిశీలిస్తాం. వాటిని పూర్తిస్థాయిలో శుభ్రపరిచే వరకు అక్కడే ఉంటాం. కూరగాయల్లో ఎలాంటి పురుగులు రాకుండా చూసుకుంటాం. వంట వండే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. భోజన సమయంలో నాతో పాటు సహాయ మంత్రులు వడ్డించటంలో సాయపడుతారు. ఉన్నదాంట్లో నాణ్యమైన భోజనం విద్యార్థులలకు అందేలా రోజూ పర్యవేక్షణ చేస్తాం.

ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తున్నాం..

- సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు



స్వచ్ఛ పాఠశాలలో భాగంగా మా బడిలో బాల మంత్రి మండలి ఏర్పాటు చేశాం. వారికి ఆరోగ్య సూత్రాలను వివరించాం. వాటిని మంత్రి వర్గం వారు పాటిస్తూ విద్యార్థులకు సూచిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదవుపై శ్రద్ధ పెట్టగలరు. క్రమశిక్షణ, ఆహార అలవాట్లు, చేతులను శుభ్రపరుచుకోవడం, మొక్కలకు నీరు పట్టడం, హరితహారంలో భాగంగా మొక్కలను పెంచడం, పాఠశాల గ్రంథాలయ బాధ్యతలను విద్యార్థులకే అప్పగించాం. మంత్రి వర్గం ఏర్పాటు చేసినప్పటి నుంచి పిల్లలు బాధ్యతాయుతంగా ఉంటున్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

హరితహారంపై కళాకారుల ప్రదర్శన

తంగళ్లపల్లి : మూడో విడత హరితహారాన్ని విజయవంతం చేయాలని సర్పంచి తాళ్లపల్లి ప్రసన్న కోరారు. శనివారం తంగళ్లపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ ఎడ్మల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఆటా పాట నిర్వహించారు. చెట్లవల్ల కలిగే లాభాలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. కళాకారులు ఆకునూరి దేవయ్య, తిరుపతి, గుగ్గిళ్ల పర్శరాములు, గడ్డం దేవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

నెహ్రూనగర్‌లో ఆధార్ క్యాంపు

సిరిసిల్లగ్రామీణం, న్యూస్‌టుడే : సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు నిర్వాహకుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో శనివారం ఆధార్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన 0 నుంచి 5 ఏళ్లలోపు 40 మంది పిల్లల పూర్తి వివరాలను ఆధార్‌లో నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాలనీలో ఎవరైనా పిల్లల వివరాలు ఆధార్‌కార్డులో లేకపోతే తప్పకుండా నమోదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సమాజహితం కోసం కృషి చేయాలి

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: సమాజహితం కోసం కృషి చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ అన్నారు. సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ నియామకం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా యెలగొండ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు వేణు, ఉపాధ్యక్షుడిగా బి.నరేందర్, కోశాధికారిగా బిల్ల చంద్రమౌళి, సహాయకార్యదర్శిగా తాటిపాముల కృష్ణహరి, కార్యవర్గ సభ్యులుగా ఎం.శ్రీరాం, ఎన్.నాగజ్యోతిలు ఎన్నికయినట్లు తెలిపారు. ప్రజల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం కోసం నిర్విరామ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

28న జరిగే ధర్నాకు బీటీఏ మద్దతు

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: ఈ నెల 28న జరిగే ధర్నాకు బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) సంపూర్ణ మద్దతిస్తుందని బీటీఏ జిల్లా అధ్యక్షుడు మార్వాడి గంగరాజు అన్నారు. స్థానిక శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజిబివి) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదవ పిఆర్‌సి అమలు చేసి రెండు సంవత్సరాలు దాటిందనీ, కానీ కేజిబివిలకు ఇప్పటివరకూ అమలు కాలేదన్నారు. కెజిబివిలను రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున ఇందులో ఉద్యోగ ఉపాధ్యాయులకు అదనపు పనుంటుందన్నారు. విద్యాశాఖలో మహిళా ఉపాధ్యాయులకు 20 ఆకస్మిక సెలవులు, 7 ప్రత్యేక సెలవులను వర్తింపజేయాలన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కుంట విశ్వనాథ్, బూట్ల కనకయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆటపాటలతో సందడి చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా స్వాగత వేడుకలు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆటపాటల మధ్య స్వాగత వేడుకలను మాతృశ్రీ గార్డెన్‌లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని, ఇందుకు ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. అధ్యాపక బృందం దేవయ్య, రాజేశ్వర్‌రావు, విజయ్‌కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్, వీర్నపల్లి మండల కేంద్రాల్లోని కేజీబీవీల్లో ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కోటి ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యం

ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లాలో కోటి ఎకరాలకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెరాస ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి రాగం ఎల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు మేలు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నర్మాలలో ప్రజాభిప్రాయ సేకరణకు భారీ సంఖ్యలో రైతులు తరలివచ్చారన్నారు. కర్షకుల శ్రేయస్సుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

కొత్తపల్లి(గంబీరావుపేట) : సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న మహాధర్నా గోడప్రతులను కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. అది రద్దయ్యే వరకు ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో బొప్పాపూర్ ఉన్నత, జ్ఞానదీప్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బొప్పాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లలు వాలీ బాల్ (జూనియర్స్)లో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. బాలుర ఖోఖో, సీనియర్స్ బాలికల కబడ్డీలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జూనియర్స్ కబడ్డీ విభాగంలో జ్ఞానదీప్ పాఠశాల పిల్లలు ప్రథమ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మయూరి, దీపిక, దీప్తి, రమ్య, పూజిత, అఖిల, ఎం. అఖిల, ఎం. దీపిక, సంకీర్త్, విష్ణు, వరప్రసాద్, దినేశ్, సాయితేజ, ఖలీల్, యాసిన్, సంజయ్, శశికుమార్, వంశీ, నితిన్, ఎస్. రంజిత్, ఇ. వంశీ, అనుదీప్, పి. శరత్, బి. వినోద్‌కుమార్, జెస్సీ జాస్మిన్, నిషితలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.


బొప్పాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

జడ్పీ పాఠశాలకు కంప్యూటర్లు వితరణ


కంప్యూటర్లను ప్రారంభిస్తున్న దృశ్యం

చీకోడ్ (ముస్తాబాద్) : ముస్తాబాద్ మండలం చీకోడ్ జడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థి గూడ అశోక్‌రెడ్డి రెండు కంప్యూటర్లను వితరణ చేశారు. సర్పంచి పోతిరెడ్డి రాజయ్య, ముస్తాబాద్ సహకార సంఘం అధ్యక్షుడు కనమేని చక్రధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డిల చేతుల మీదుగా శనివారం వాటిని ప్రారంభించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలని తల్లిదండ్రుల పేరున కంప్యూటర్లను అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు, నాయకులు కొండల్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIE


CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS





WATER PURIFIER

మీ ఇంట్లో వాటర్ ప్యూరిఫైడ్ పనిచేయడం లేదా? ఏ కంపనీవైన సరే 24 గం॥లలో ఖచ్చితంగా బాగుచేయబడును. వెంటనే సంప్ర॥: 90591 71883.



KNR రూరల్ పోలీస్‌స్టేషన్ దగ్గరలో, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వెనుక గ్రానైట్, కబోర్డ్స్‌తో 2 BHK డబుల్ బెడ్‌రూం, హాల్, కిచెన్ గల ఫ్యామిలీ పోర్షన్స్ మరియు సింగిల్ రూం అద్దెకు ఇవ్వబడును. సంప్ర: సెల్: 85009 22770.

COMMERCIAL

కరీంనగర్ CVRN Road అపర్ణ హాస్పిటల్, గాయత్రి చిల్డ్రన్స్ హాస్పిటల్ మధ్యన 3-1-143, 4, 5 - 3 షటర్స్, మెడికల్ ఏజన్సీలకు, సూపర్ మార్కెట్‌కి, క్లినిక్‌లకు అద్దెకివ్వబడును. సెల్: 97012 74399, 0878-2266532.



Computer Operators (M/F), Staff Nurse (ANM/GNM), O.T Assistants, Marketing Executives for a Multi Speciality Hospital Karimnagar. Cont: 77991 55565, 92467 73388.

Wanted Female Typist/ Computer Operator. Vinayaka Diagnostic Center, Civil Hospital Road, KNR. Cell: 99590 33753.

ఒక ప్రముఖ Ready Mix కంపనీ (NTPC)లో పని చేయుటకు అనుభవం కల సూపర్‌వైజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, (B.Tech/ Diploma in Civil) కావలెను. Cont: 73068 90162, 80192 66465, 98496 42244.

ప్రముఖ ఫైనాన్స్ & ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు Good Looking కల్గిన B.Tech. & MBA (Any Graduation) Famale కావలెను. Only Office work. Good Salary. Cell: 91778 80559.

ఆర్థిక చింత మీ అంతుచూసే లోపే మీరే అంతుచూసేయండి. మార్కెటింగ్ రంగంలో వారానికి 35,000/- నుండి 70,000 వరకు సంపాదించుకునే అవకాశం. Cont: 7036042555

కొత్తవారు/ అనుభవం గల డాటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Day/ Night Shifts For Immediate Joining Karimnagar. Plz Cont: 91005 90930.

పాస్‌పోర్టు కల్గిన ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, హెల్పర్స్, HV A/C టెక్నీషియన్స్, డీజిల్ మెకానిక్స్ కావలెను. Age: 21 to 40. ఉచిత వసతి, జీతం: 15K to 40K. ✆ 83092 81484.

వర్నిలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు నందు శిక్షణ ఇచ్చి జాబ్ ఇప్పించబడును. Q: 8వ తరగతి ఆపైన. సం॥ ✆: 9000499394, 8978788537.

అపెక్స్ హాస్పిటల్, రాజా టాకీస్ ప్రక్కన, కరీంనగర్ నందు పని చేయుటకు, ICU సిస్టర్స్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్స్ వెంటనే కావలెను. సెల్: 81422 74888, 77029 22915.

కరీంనగర్ పట్టణంలో రుచిగా ఇంట్లో వంట చేయుటకు మరియు పాపను చూసుకొనుటకు 30 సం॥ల లోపు ఎలాంటి బాదరబందీ లేని ఫుల్‌టైం లేడీ వర్కర్ కావలెను. జీతం: నెలకు 10,000 మరియు భోజన వసతి. సెల్: 95057 04834.

కరీంనగర్ గంజి చౌరస్తా జగదంబ ఇమిటేషన్ జువెల్లర్స్‌లో పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. (లోకల్ వారు మాత్రమే). సెల్: 92471 31234.

గోదావరిఖని, సీతానగర్‌లోని కొత్త కూరగాయల మార్కెట్‌లో నూతనంగా ప్రారంభించిన హోటల్‌లో మిర్చి, బజ్జీ, సమోస మొ॥నవి చేయుటకు మాస్టర్స్ కావలెను. నివాసం మరియు భోజనం వసతి కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 95336 70125.



FLAT FOR SALE

KNRలోని బ్యాంక్ కాలనీ D.Mart వెనుకాల సాయి జ్యోతి రెసిడెన్సీలో 3BHK డీలక్స్ ఫ్లాట్ East & West 1750 S.Ft. గలవి గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. Cont: 94400 51501.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

PLOT FOR SALE

Hyd మేడ్చల్ HMDA ప్రతిష్టాత్మకమైన వెంచర్లో రైల్వేస్టేషన్ & NH.44 ప్రక్కన ఓపెన్ ప్లాట్స్ బ్యాంకు లోన్‌తో కలవు. 98669 83900, 98852 43900 Prime 40x60 Villa Plots Also.

KNR అల్కాపురి కాలనీ రోడ్ 6లో 30 ఫీట్ల రోడ్‌కు పడమర ఫేసుగల 35x70 సైజు గల ప్లాట్ & చింతకుంట SBI బ్యాంక్ దగ్గరలో 33x76 సైజు గల 275 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. Ph. 94404 04330.

KNR- Hyd. రోడ్‌లో జ్యోతిష్మతి, వాగేశ్వరి కాలేజీలకు, RTO ఆఫీస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అతి సమీపంలో 5 గుం॥ (1 గుం. 3,00,000) 10 గుం. (1 గుం. 2,50,000) 15 గుం. (1 గుం. 2,00,000), 25 గుం. (1 గుం. 1,50,000) & 5 ఎ., 10 ఎ., 12 ఎకరాల వ్యవసాయ భూమి అర్జంట్‌గా అమ్మబడును. Cont: 98498 43636, 94400 52095.

LEASE/RENT

KNR మంచిర్యాల చౌరస్తాకు అతి దగ్గరలో అపోలో వెళ్లే దారిలో Dr. కన్నం దుర్గేశ్ వోల్గా హాస్పిటల్ ప్రక్కన హాస్పిటల్, కమర్షియల్ పర్పస్ 2000 S.Ft. గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ లీజ్/Rent కి ఇవ్వబడును. Cont: 94400 42148.



శ్రీ ఆదిత్య రియల్ ఎస్టేట్, గణేష్‌నగర్, కరీంనగర్ ఓపెన్ ప్లాట్లు/ ఇండ్లు/ అపార్ట్‌మెంట్ Flats/ వ్యవసాయ భూములు అమ్మేవారు/ కొనేవారు సంప్రదించగలరు. ✆ 94405 36331.

ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్స, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195

జమ్మికుంట గ్రా. నందు సర్వేనెం. 719/A/2 & 719/2/B లలో 6668.88 చ॥గ॥ల స్థలము 2) రేకుర్తి గ్రా. నందు ఇ.నెం. 3-65/1 లో 137 చ॥గ॥లు 3) తీగలగుట్టపల్లి, శ్రీ కైలాస రెసిడెన్సి ప్లాటు-509-1556 చ॥అ॥లు. సం. 98488 65001, 77939 33657

FLAT FOR SALE

కరీంనగర్ టౌన్ జ్యోతినగర్‌లో శివ థియేటర్ దగ్గర 2BHK అపార్ట్‌మెంట్ Flat 1000Sft E/F కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 9491481236

కరీంనగర్ బ్యాంకు కాలనీ సీతారాంపూర్ మెయిన్ రోడ్‌కు పడమర వైపు 2వ ప్లాటు ఉత్తరం ఫేసింగ్ గల 61x32 స్వంత ఓపెన్ ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 99895 58858, 98669 15957.

HOUSE FOR SALE

KLR Venture P.No. 563 G+1 200 Sqyds 3200 Sft 5 BHK 2nd Phase HMDA Layout Near Medchal Busstop ✆ 9490691388/ 9247860530

2 Shutters for sale. Beside Peddapally Bustand. Ramaswamy ✆ 98493 45363, 90108 29829.

Prajay 2 BHK Indp Houses @ 22.54 L, Nr.Shamirpet @ Genome Valley Comp HMDA Approved Avail PMAY Binifits Upto 2.67 Lakhs Ph: 8374300345

Good news for Retired People. మొదటిసారిగా బెంగుళూరు హైవే నందు కొత్తూరుకి దగ్గరలో ఇండిపెండెంట్ రిటైర్‌మెంట్ హోమ్స్ 200 sq yds లో 600 చ.అ. బిల్డింగ్ ఫర్నిచర్‌తో కలిపి కేవలం 13,50,000/- మాత్రమే Special Discount for Groups for 100 Customers upto 31st Aug-17. సంప్రదించండి ✆ 84648 50159.

రేకుర్తి గ్రా.ప. రోడ్‌లో SF 104 గ॥లలో నూతనంగా నిర్మించిన 3+1 బిల్డింగ్ అమ్మబడును & ఓపెన్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 89193 90609.

జమ్మికుంట పట్టణంలో హౌజింగ్‌బోర్డ్ సమీపంలో 26X45 వెడల్పు, పొడవుగల G+1 నివాసగృహం నెలకు Rs. 15000/- కిరాయి వస్తున్న ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రదించగలరు. Cell: 94922 06474, 99893 24232.

KNR నుండి 5km దూరంలో చింతకుంట గ్రా॥లో గ్రామపంచాయితి సమీపంలో 205 sq. yards తూర్పు/ ఉత్తరం గల నూతనంగా నిర్మించిన Rcc బిల్డింగ్ అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. Cell: 83310 12652.

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నీష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

కరీంనగర్‌లోని గణేష్‌నగర్‌లో ఉన్న ఇల్లు అమ్మబడును (1 గుంటలో) సంప్రదించవలసిన Cell No: 76599 90123, 94418 33259.

కరీంనగర్ to హైద్రాబాద్ Highway లో ఇల్లు (12 Lakhs) మరియు స్థలములు నివాసయోగ్యమైనవి కలవు. Contact: 9392353187.

MIG-II, MIG-I, LIG-I, హౌజింగ్ బోర్డ్ కాలనీలో ఇండ్లు మరియు కరీంనగర్ టౌన్‌లో పాత/కొత్త ఇండ్లు, బిల్డింగ్‌లు ప్లాటు అమ్మబడును/ కొనబడును. బైపాస్ రోడ్‌లో ప్లాట్లు & నుస్తులాపూర్‌లో భూములు అమ్మబడును. సంప్ర: సెల్: 98491 54907, 99491 36905.

LAND FOR SALE

భూమి అమ్మబడును: KNR to HYD రోడ్‌కు ఇందిరానగర్ స్టేజి వద్ద ఉన్న 6-1/2 గుంటలు అమ్మబడును. సంప్ర॥ 98490 41415, 90000 78714.

NTPC, FCI X Road లోని ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా గల 6 గుంటల భూమి అమ్మకానికి కలదు. సంప్ర॥ 73966 31591.

జగిత్యాల హైవే రాణిపూర్ కార్నర్ 17 గుంటల ఖాళీ స్థలము అమ్మబడును. సంప్ర: సెల్: 81066 37737, 91774 53855.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Plots for Sale/ Purchase Munaganuru, Koheda, P.Amberpet, Hyt.Nagar, Turkamjal, Ibrahimpatnam Surroundings 9493681469/ 9347320539.

రేకుర్తి ట్రినిటీ కాలేజీకి వెనుక SR హోమ్స్ ప్రక్కన 200, 173 గజాలు తూర్పు 30 Fts. Road గల ప్లాట్లు అమ్మబడును. KNR. 93464 52010.

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారామతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

కరీంనగర్ మార్కండేయనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్ డ్యాం దగ్గర పోలీసు అమరవీరులకు అలాట్ అయిన సేల్‌డీల్ గల 45x60 సైజు గల ప్లాటు అమ్మబడును. సంప్ర: సెల్: 98855 41999.

Hyd లో హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల, తారామతిపేట్,కోహెడ, మునగనూర్, తొర్రూర్, బాటసింగారం, తుర్కయంజాల్, ఆదిభట్ల,ఉప్పల్, ఘట్‌కేసర్‌ల్లో ప్లాట్లు కొనబడును ✆ 9346655211.

సప్తగిరి కాలనీ మాచర్ల గార్డెన్ 43 Ft. వెడల్పు మెయిన్ రోడ్ నందు సెమీ ఫినిష్ ఇల్లు (51 lakhs) 196 చ॥గజాలు (Ground, 1st Floor, Slab) అమ్మబడును. KNR. Cell: 99879 09809.

శామీర్‌పేట్, కరీంనగర్ హైవే Facing, ORR దగ్గరలో HMDA approved Layout L.P.No.05/LO/Plg/HMDA /2017, Nalsar, BITS కి దగ్గరలో గే॥ కమ్యూనిటీ మరియు అన్ని Dev. తో 120, 200, 400 గ॥ల ప్లాట్లు Bank loan facility సంప్ర॥ 99080 17659.

కరీంనగర్ కట్టరాంపూర్ మహాలక్ష్మి గుడి దగ్గర S/F గల 60 ఫీట్ల రోడ్‌కు ఆనుకొని 288 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. గుంటకు 13 లక్షలు Fix. Cont: 93938 66660.

KNR సప్తగిరి కాలనీ N/F ఫేస్ 1 గుం॥ (25x45) ప్లాట్ మరియు సప్తగిరి కాలనీ బైపాస్ రోడ్‌కు ఆనుకొని 1 గుం॥ మరియు 100 Ft.ల రోడ్ 2nd బిట్ 140 గ॥ E/F అమ్మబడును. Cont: 97003 13306.

పెద్దపల్లి జిల్లా ఖామ్‌నగర్ క్లాస్ 1 లొకాలిటీలో ఉత్తరం ఫేస్‌తో కల్గిన 527 గ॥ 2 రోడ్లు కల్గిన ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

COMMERCIAL SPACE FOR SALE

Prime Commercial Plot at Thumukunta 100ft Road Facing Alwal to Shamirpet Road. Site Suitable for Multiplex, Commercial Mall, Hospital, Education Institute, Hotels & Hi End Residential Aprts Etc., 9600 sq.yds or Partly 2400Yds, Available Contact Genuine buyers. Srihari 9885516833

LEASE/RENT

KNR మల్కాపూర్ రోడ్ PVR ఫంక్షన్ హాల్ ప్రక్కన 1st & 2nd ఫ్లోర్ బిల్డింగ్ లీజుకి/ రెంట్‌కు ఇవ్వబడును. (2100 Sft. స్థలం) సంప్ర: సెల్: 80083 30083.

ప్రైవేట్ స్కూల్ కొరకు రెంట్ ప్రాపర్టీ కావలెను. 6 రూమ్స్, కొంచెం గ్రౌండ్ కరీంనగర్ ప్రైమ్ రెసిడెన్షియల్ ఏరియాలో కావలెను. Cont: 97000 76888.

LEASE/SALE

సూపర్ మార్కెట్ & బిల్డింగ్ లీజు/ అమ్మకం
హన్మకొండలోని గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లోని 270 ప్లాట్లతోపాటు ఇతరులకు సప్లయి చేస్తూ మంచి రన్నింగ్‌లో ఉన్న ఎయిర్ కండీషన్ గల సూపర్ మార్కెట్ మరియు బిల్డింగ్ వేరు వేరుగా గాని మొత్తం గాని లీజు లేదా అమ్మబడును.
వివరాలకు
9912151553
9849161881



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars For Sale @ Reasonable Price, Mahindra Logan Dls-2008, Maruthi Swift LDI-2008 Cars Availble For Sale. Contact. 9100032923



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

రూ॥ 250/-లకే క్యాండిల్స్ & ధూప్‌స్టిక్స్ శిక్షణ. క్యాండిల్ మెటీరియల్‌తో పాటు ధూప్‌స్టిక్ మెటీరియల్ ఉచితం. ఇతర ఫీజుతో 9 రకాల ప్రొడక్ట్స్ నేర్పించబడును. GK క్యాండిల్స్, KNR. Cell: 83741 47277/ 91604 32855.

AYHC ఫార్మసీ ప్రొడక్ట్స్ అన్ని మెడికల్ షాప్స్‌కి సప్లై/ కలెక్షన్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్, సూపర్ స్టాకిస్ట్ AP/TS అన్ని జిల్లాలో కావలెను మీ పెట్టుబడి పై 40% ఆదాయం 85009 06282

MNC కంపనీలో జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. మంచి ఆదాయం, కారు, ఇల్లు, పెన్షన్ పొందండి. ఆసక్తి గల యువతీ, యువకులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, గృహిణులు సంప్ర: ఫ్లాట్ నెం. 315, మణిదీప్ అపార్ట్‌మెంట్, కోర్టు చౌరస్తా, KNR. Cell: 94400 12837.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

FOR SALE

LMD కాలనీ తిమ్మాపూర్ నందు ఫాస్ట్‌ఫుడ్ సామాగ్రి మరియు హోటల్ సామాగ్రి అమ్మబడును. Cont: 77026 73662, 98495 07178, 94403 45807.

Commercial Shutters at Hanamkonda Bus Stand Hanuman Temple Road for Office, Polyclinics, for Sale. # 9440785213, 9440872762.

కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తా దగ్గరలో మంచి రన్నింగ్‌లో ఉన్న లేడీస్ హాస్టల్ అమ్మబడును. సంప్ర॥ 84650 60562.

FURNITURE

KNR లోని అన్ని షాపులకు అనుకూలంగా ఉన్న షాప్ ఫర్నీచర్ అమ్మబడును. గ్లాస్ పార్టీషన్, కౌంటర్, ర్యాక్స్ సంప్రదించండి. Cont: 98481 37890.



కరీంనగర్‌లో మొట్టమొదటి సారిగా అతి తక్కువ ధరలో స్లాబ్ ఏరియాపై ఫీటుకు కేవలం రూ॥ 1100/- మాత్రమే. అతి తక్కువ సమయంలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వబడును. Arclines Engineer & Builders. Cell: 70137 83817, 97003 58440.

R.C.C. కాంపౌండ్ వాల్స్ వేయబడును. సంప్రదించగలరు. ✆ 94901 28930. కరీంనగర్.



MULTIMEDIA

మీడియా & ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఉద్యోగం పొందడమే మీ లక్ష్యమా? అయితే రండి "QAG ఆనిమేషన్"లో మీడియా డిజైన్/ప్రింట్ డిజైన్/3D ఇంటీరియర్ డిజైన్/ Adv-సినీగ్రాఫిక్స్/2D/3D ఆనిమేషన్/వెబ్‌డిజైన్ కోర్సులలో 51% ఫీజు రాయితీతో శిక్షణతో పాటు ఉద్యోగం పొందండి # అర్హత: 10th/ఇంటర్/డిగ్రీ (P/F)-ఈ ఆఫర్ మొదటి 10 అడ్మిషన్లకు మాత్రమే # సంప్ర॥ QAG ఆనిమేషన్, కరీంనగర్. Cell: 79015 30609.

Examsలో ఫెయిల్లో అయ్యారా! ఐతే మల్టీ మీడియా, యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ కోర్సులలో జాయిన్ అవ్వండి. అతి తక్కువ ఫీజులతో కోర్సు నేర్పించి ఉద్యోగస్థులుగా చేస్తున్న సంస్థ. ★ అనిమ్‌గురు ఆనిమేషన్, KNR. ✆ 92469 32939.

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సులో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.



B.Sc. (Agriculture) icar acredited Low Fee. Limited Seats. Ph.D. (Regular/ Part Time). Cell: 79012 42909, 96761 18505.

TUITIONS

PASS Tuitions: B.Tech., Diploma, 10th, Inter, Degree Pass Coaching for Supply & Detained (Individual Classes for all Sbj.) Near Womens Degree Clg., KNR. Cell: 80991 75743.

Navodaya/ Sainik (5th), 7th-10th, Inter, B.Tech., Degree Coaching. Veenasri Tuitions, Bhagathnagar, KNR. Cell: 8096 729 219.

Diploma, Inter, B.Tech. Tutions all Subjects 100% Result Coaching. Spl. for Supply/ Detained. Individual Care. Timings: 9.30 am to 8.30 pm. Fullday. Goutham Tutions, MM Thota, KNR. 88011 87009, 95731 03654.

DISTANCE EDUCATION

ఒకే సం॥లో ఇంటర్/ డిగ్రీ/ SSC: Direct 10th, Inter, B.A., B.Com, BSc, BLisc, MA, M.Com, MSc, MLisc, MBA, Diploma, B.Tech (All Courses Regd UGC & DEC) Micro Chip Study Circle, MM thota, KNR ✆ 94405 21935/ 97005 59923.

ఓపెన్ 10th & ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి SR High School. Cont: 98669 69234, 77807 64677.



THE EENADU WAY CLASSIFIEDS



ఆరోగ్యానికి Organic Millets/ ప్రకృతి శక్తి కలిగిన దంపుడు బియ్యం, కొర్ర అరిక, వరిగ, రాగులు, సజ్జలు, జొన్న. CD's, బుక్స్, నిత్యావసర సరుకులు మొ॥ సెల్: 94400 27174.




PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.



MACHINERY FOR SALE


ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 91007 20757



జిల్లా కోర్టులలోని చెక్ బౌన్స్ అప్పీళ్ళు, ప్రామిసరీ నోట్ అప్పీల్సు ఎ.సి.బి. కేసులు, వివాహ సంబంధ సమస్యలు విషయమున కక్షిదారులకు, జూనియర్ న్యాయవాదులకు ఉచిత సహాయ, సహకారములు పొందుటకు చట్టంలోని మెళకువలు తెలుసుకొనుటకు సంప్ర: 93993 24393, 83098 45265.

CHANGE OF NAME

I, Have Changed My Name from Dubbaka Yellaiah to Dubbaka Yellamas per Vide Affidavit No: 11AA639014



Baghatnagar H.No. 7-4-58 2 HBK, 2 No. of portions, 2nd floor, Newly constructed available for rent for families only. Rent per month 6000/-. Near Bhagavati School & Alphores College Complex, Fundus School, Behind Kapeshwara Temple, Municipal & Bore Water for 365 days. ✆ 88011 42919.

KNR మల్కాపూర్ రోడ్ కొత్తయాస్వాడ హరిహరనగర్ రోడ్ నెం. 7/Aలో గల డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. Cont: 98665 69163.

KNR మంకమ్మతోటలో JNM స్కూల్ దగ్గర ఇ.నెం. 7-2-221 నందు 1st ఫ్లోర్‌లో 4 రూముల ఫ్యామిలీ పోర్షన్ కారు పార్కింగ్ & అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: సెల్: 90002 88980, 79897 95262.

కరీంనగర్ కోర్టు చౌరస్తా H.No. 3-1-720, ICICI బ్యాంక్ వెనుకాల, స్ట్రీట్ వావిలాలపల్లి 2 గదులు, అటాచ్డ్ బాత్‌రూం, కిచెన్, నీటికొరత లేదు. సెల్: 94915 62117.

KNR పట్టణంలో AO'C రాంచంద్రపురం కాలనీలో క్రొత్తగా నిర్మించబడిన సింగిల్ బెడ్ రూం పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Cont: 94407 21207.

APARTMENTS

KNR హనుమాన్‌నగర్‌లో (గణేష్‌నగర్ లొకాలిటీ) మహాలక్ష్మి రెసిడెన్సీనందు Flat No: 401 2BHK అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర. ✆ 92901 56212.



Wanted (1) Office Incharge (M/F) Qly: Degree, 2 years experience in Accounts, (2) Technician Qly: ITI/Diploma in Electronics. Cell: 70752 63666. email: snmedicalsystem2014@gmail.com

Required Markting Executives & Computer Hardware Eng., Qual: MBA/ Degree work @ Hyd with 2 Wheeler, www.allq.in, 9494241428

Wanted English Teachers for Middle & High School. Contact: SR Prime School, Jyothinagar, Karimnagar. Ph. No. 99857 56563.

Wanted Faculty: Computer Science, Botony in Vemulawada Degree College. Cell: 97030 85715, 94402 42264.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Wanted Senior Medical Rep Commission Base 27% HQ, Karimnagar maxiglowhealthcare@gmail.com 9490330009

Wanted Primary Maths Teachers for E/M (1st - 5th) Fluency in English is must. Contact: 99666 38877, 90145 47132, Karimnagar.

పల్లవి ఫ్యాబ్రిక్ క్లాత్ స్టోర్‌లో పని చేయుటకు లేడి వర్కర్స్ కావలెను. Add: మాంగల్య షాపింగ్ మాల్, BSNL office ప్రక్కన. Cont: 81211 73112.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

ప్రముఖ కిడ్స్‌వేర్ మరియు టాయ్స్ షాపు నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌బాయ్స్ & సేల్స్‌గర్ల్స్ కావలెను మరియు హెల్పర్స్ కావలెను సంప్ర: 80960 80804.

టైలరింగ్‌లో అనుభవం ఉన్న మహిళలకు నెలకు మూడు వేల రూపాయల నుండి ప్రతి నెల 500లు పెంచుతూ 5000 వరకు ఇవ్వబడును Rex గార్మెంట్స్ మామాజీ జిలేబి మేడపైన టవర్ సర్కిల్ KNR. 92469 14853.

సంగీత ఆల్బమ్ డిజైనింగ్ నందు పనిచేయుటకు ఫోటోషాప్ డిజైనింగ్ వర్కర్స్ (ఫ్రెషర్స్/ అనుభవం గల వారు కావలెను. హెడ్‌పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కరీంనగర్. Cell: 98666 25726.

మా హాస్పిటల్ నందు పనిచేయుటకు వార్డ్‌బాయ్స్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నేరుగా సంప్రదించండి. సూర్యనర్సింగ్ హోం CVRN రోడ్, కరీంనగర్.

మానసరెడ్డి వివాహ పరిచయ వేదిక KNR అన్ని కులాలు, మతాల వారికి పెండ్లి సంబంధం కుదిరించే ఏకైక వేదికకు ఒక (Lady Receptionist) కావలెను. సంప్ర॥ 77804 66054, 99895 58803.

ఏ బాదరబందీ లేని 50 సం॥ ఆడ పనిమనిషి ఇంట్లో ఉంటూ పనిచేయుటకు కావలెను. రూం వసతి, జీతం ఇవ్వబడును. Cont: 99592 69799.

ప్రముఖ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో భోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. విద్యార్హత: B.Sc MLT, M.Sc Microbiology, M.Sc Zoology, BVSC, B.Tech (MEC), B.Sc Nursing, B.Sc Agriculture, Cont: 73865 00758, 90148 98838.

కరీంనగర్ (భగత్‌నగర్)లోని కిరణ్ వాటర్ ప్లాంట్‌లో ఆటోల మీద హెల్పర్‌తోపాటు పోయి క్యాన్లు వేయుటకు ఆటో డ్రైవర్ కావలెను. డ్రైవర్‌కు జీతం 8000/- ✆ 90822 25555 / 94822 25555.

సాఫ్ట్‌వేర్ కంపెనీ నందు సాఫ్ట్‌వేర్ డెవ్‌లపర్ (JAVA, ANDROID, SAP) పనిచేయులకు B.E. B.Tech (CS/ IT/ EC)/ MCA 2012 to 16 బ్యాచ్ వారు కావలెను. Cell: 91333 00092.

సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు సంప్రదించగలరు. Sup: Wo బాలాజీ డిస్ట్రిబ్యుటర్ (ITC) Daler, బైపాస్ రోడ్, జగిత్యాల. కనీస జీతం నెలకు 10,000/- పైన సంపాదన మరియు సూపర్‌వైజర్ జీతం నెలకు 12,000/-.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9703241280/ 9393877596.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

షిర్డీసాయివృద్ధుల ఆశ్రమము హైద్రాబాద్‌లో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి కేర్‌టేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 86390 00084/ 79937 04937/ TS: 8142322214/ 53.

అనుభవం కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ మరియు ANM సిస్టర్స్ (3), ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ అర్జంటుగా కావలెను. Contact: 97014 99949.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

కరీంనగర్‌లో కంప్యూటర్ ట్యాలీ వచ్చిన అనుభవం కల్గిన సూపర్‌వైజర్, డ్రైవర్స్ కావలెను. సెల్: 91777 33379.

కరీంనగర్ మెడికల్ షాప్‌లో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సేల్స్‌బాయ్స్ కావలెను. లోకల్‌లో పని చేయుటకు. సెల్: 92461 83012.

భారతదేశంలో No. 1 కం. ద్వారా అద్భుతమైన అవకాశం. పెట్టుబడి లేకుండా (F/P) టైం వర్క్ చేసుకొని అధిక సంపాదన పొందండి. సెల్: 7989 734 924.

పెట్రోల్ బంక్‌లో పని చేయడానికి ఫిల్లర్స్, క్యాషియర్స్ కావలెను. శ్రీ సాయి మోహన ఫిల్లింగ్ స్టేషన్, వరంగల్ రోడ్, అల్గునూర్. స్వయంగా సంప్రదించండి. సెల్: 98496 31116, 89859 26584.

నిరుద్యోగులకు శుభవార్త స్వతహాగా మీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశం టి.వి, ఫ్రిడ్జ్, ఏ.సి, డి.టి.ఎచ్ ఎలక్ట్రికల్ ఇతర డిప్లమో కోర్సులు నేర్పించి మీకు ప్లేస్‌మెంట్స్ ఇవ్వబడును. ✆ 9603327027

ఉచిత శిక్షణ: విజువల్ ఎడిటింగ్, ఆనిమేషన్ & ఫోటోషాప్ నందు ఫుల్ టైం చేయువారికి అలవెన్స్. VJY వీడియో స్టూడియో KNR. ✆ 93934 64990.

Ram Dressesలో పని చేయుటకు సేల్స్‌మెన్స్ & సేల్స్‌గర్ల్స్ కావలెను. Minimum 1 సం॥ అనుభవం (Experience) కలిగి, లోకల్‌లో నివసించు వారికి ప్రాధాన్యత. Tower Circle, KNR. ✆ 98490 59100.

కరీంనగర్ టౌన్‌లో ఇంటి పనికి & వంట చేయడానికి విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన ఆడ పనిమనిషి కావలెను. భర్తకు డ్రైవర్ ఉద్యోగం. ఉచిత వసతి. సంప్ర: 80507 78956.

కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో IRER సర్వే చేయుటకు ఆపరేటర్లు కావలెను. కావున ఇంట్రెస్ట్ ఉన్నవారు సంప్రదించగలరు. సెల్: 96666 90660, 80087 21136.

తెలంగాణ ఏరియాలో గల ప్రముఖ కంపెనీల యందు పని చేయుటకు గాను సె॥గా, సూ.వై., ITI, MBA, లేబర్స్ వెంటనే కావలెను. (స్త్రీ/పు) Cell: 99498 62512, 91 91218 34769.

భారతి జూ॥ కళాశాలలో కరీంనగర్‌లోని హాస్టల్‌లో పని చేయుటకు మెస్ వర్కర్లు (భార్యభర్తలు) కావలెను. ఉచిత భోజనం మరియు వసతితో పాటు ఇద్దరికి నెలకు 10,000 జీతం ఇవ్వబడును. సెల్: 94404 49304.

Wanted Lecturers: English, Economics (E/M), Commerce (E/M), హాస్టల్ వార్డెన్ (M/F), అకౌంటెంట్ కావలెను. సెల్: 94943 05566.

Prajay Inviting Experienced Marketing Persons for Venture at Shamirpet Salary + Incentives. Contact: 9182135265.

వరలక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ బ్యాంక్ కాలనీలో పని చేయుటకు Lady/Female మేనేజర్ కావలెను. సెల్: 90302 70020.

30 సం॥ల అనుభవం గల కన్‌స్ట్రక్షన్ కంపెనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్, హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సంప్ర॥ 9885169696.

ఫర్నీచర్ షోరూం కరీంనగర్ పట్టణంలో హార్డ్‌వర్క్ చేయుటకు మూగ పురుష అభ్యర్థులు కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 99498 63130.

ప్రముఖ జాన్‌డీయర్ ట్రాక్టర్ షోరూంలో సుల్తానాబాద్ మండలంలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 98485 37204.

సమత హాస్పిటల్‌లో పని చేయుటకు ఆయాలు కావలెను. Cont: 98490 53021, 97034 78931.

తెలుగు లేడీ టెలికాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ Job చేయుటకు కావలెను. జీతం: 8000/- నుండి 15,000/- వరకు. Ph: 9154326319.

WANTED JOB

ప్రముఖ హోల్‌సేల్ బట్టల షాపులో పనిచేయుటకు M/F 30 సం॥లోపు వర్కర్స్ కావలెను. అడ్రస్: కరీంనగర్, శనివారం మార్కెట్. Cont: 95151 31003, 74168 81660.

MARKETING / SALES

Wanted Marketing Execuitves for a Reputed Photo Albums Printing Digital Press, Two Wheeler Must. Karimnagar, Jagithyala Candidates Prefferable ✆ 8977077736/ 9100235553.

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

FACULTY / TEACHERS

Wanted lady Teachers: To teach Pre-primary Classes 1-3rd in E/M. Fluency in English is must. SR School, Vidyanagar, KNR. Cell: 89197 59501.

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

కరీంనగర్ హాస్పిటల్‌లో పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ & ఇతర స్టాఫ్ కావలెను. నేరుగా సంప్రదించండి. శ్రీదీపిక హాస్పిటల్, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, ప్రశాంత్‌నగర్ చౌరస్తా, కరీంనగర్.



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పుణేలో ప్రమాదం.. ఎన్టీపీసీ విద్యార్థి మృతి



యశ్వంత్(పాతచిత్రం)

జ్యోతినగర్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని పుణే సమీపంలో విహారయాత్రకు వెళ్లిన ఎన్టీపీసీ పీటీఎస్‌కు చెందిన జి.యశ్వంత్(19) ప్రమాదవశాత్తు మృతి చెందడం రామగుండం ప్రాంతంలో విషాదం నింపింది. ఎన్టీపీసీ పరిశ్రమలో సీనియర్ మేనేజర్‌గా పని చేస్తున్న జి.నాగేశ్వర్‌రావు కొడుకైన యశ్వంత్ స్థానిక కేంద్రీయ విద్యాలయంలో 12వ తరగతి వరకు పూర్తి చేశాడు. ప్రస్తుతం పుణేలోని సింబియాసిస్ ఎకనామిక్స్ కళాశాలలో బీఎస్సీ(ఎకనామిక్స్) రెండో సంవత్సరం చదువుతున్నాడు. వినాయకచవితి సెలవు దినాన్ని పురస్కరించుకొని కళాశాల యాజమాన్యం 60 మంది విద్యార్థులను సమీపంలోని లూనావాలాకు విహారయాత్రకు తీసుకెళ్లారు. తిరుగు ప్రయాణంలో అక్కడ నదిలో విద్యార్థులు స్నానాలు చేస్తుండగా, యశ్వంత్ గల్లంతయ్యాడు. యశ్వంత్ గల్లంతుపై కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది. నాగేశ్వర్‌రావు దంపతులు హుటాహుటిన పుణేకు బయలుదేరారు. యశ్వంత్ మృతదేహాన్ని శనివారం గుర్తించారు. అంత్యక్రియల కోసం శనివారం సాయంత్రం అక్కడి నుంచి గుంటూరుకు తరలించారు. యశ్వంత్ మృతితో తల్లిదండ్రులు జి.నాగేశ్వర్‌రావు-పద్మలత కన్నీరుమున్నీరయ్యారు. ఎన్టీపీసీ అధికారుల సంఘం అధ్యక్షులుగా పనిచేసిన నాగేశ్వర్‌రావు ఇక్కడ అందరికీ సుపరిచితులు. ఈ ఘటనతో పీటీఎస్‌లో విషాదఛాయలు అలముకున్నాయి.

జూనియర్ లైన్‌మెన్ దుర్మరణం



మృతి చెందిన సురేష్

మెట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మెట్‌పల్లి మండలం మారుతినగర్ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని శనిగరపు సురేష్(34) మృతి చెందాడు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. మంథని మండలం రచ్చపల్లికి చెందిన సురేష్ మండలంలోని కోనరావుపేటలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి కోనరావుపేట నుంచి మెట్‌పల్లికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మారుతినగర్ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో సురేష్‌కు తీవ్ర గాయాలు కాగా, 108లో మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో నిజామాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతో కౌలు రైతు మృతి



ప్రభాకర్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: హుజూరాబాద్ మండలం రంగాపూర్‌కు చెందిన బింగి ప్రభాకర్(42) అనే కౌలు రైతు గురువారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అప్పుల బాధ తాళలేక మనోవేదనకు గురై బీపీ పెరిగిపోయినట్లు వివరించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. మూడెకరాల పొలంను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్లు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నట్లు వివరించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.


జమ్మికుంట: సుభాష్ చౌరస్తా వద్ద మట్టి వినాయకుడు


రామగుండం ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలో అగ్నిమాపక పరికరాలతో త్రిశూత్ యూత్ వినాయకుడు


జగిత్యాల: అరవిందనగర్‌లో 22 అడుగుల మహా గణపతి


కరీంనగర్: టవర్ సర్కిల్ వద్ద వినాయకుడి మండపం


జమ్మికుంటలో టమోటా ఆకారంలో వినాయకుడు



జగిత్యాల: దశావతారునిగా గణేషుడు


కోరుట్లలో దుర్గామాత ఒడిలో బొజ్జ గణనాథుడు

ఘన పూజలందుకో... గణనాథ!


మంథనిలో వెదురుతో తయారు చేసిన గణపతి


కోరుట్లలో 12 అడుగుల వెదురు బుట్టల గణనాథుడు


ధర్మపురిలో తోరణాల మధ్య మండపం


అల్లీపూర్‌లో గణనాథుడికి రక్షణగా నేతాజీ

రంగు

రంగుల విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలతో మండపాలను అందంగా అలంకరించారు. వివిధ రూపాల్లోని వినాయక ప్రతిమలను వాహనాలలో పురవీధులలో డప్పుచప్పుల్ల మధ్య ఊరేగించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. లంబోదరునికి ప్రీతికరమైన ఉండ్రాళ్లు, పండ్లు, పత్రాలు పెట్టి పండితులు, అర్చకులు పూజలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వాడవాడలా గణపతులను శుక్రవారం కొలువుదీచ్చారు. యుజవన, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే దఫా ఎక్కువగా మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హం.


న్యూస్‌టుడే యంత్రాంగం


వేములవాడ: అశ్వరథంపై భారీ వినాయకుడు


మంథనిలో బాణంతో ఏకదంతుడు


కోరుట్లలో డోలు వాయిద్యాల మట్టి గణపతి



బండలింగపూర్‌లో ఆకట్టుకుంటున్న 94-చేతుల మట్టి వినాయకుడు


జగిత్యాల: వంజరిసంఘంలో విశ్వరూపునిగా...,


జగిత్యాల: పర్యావరణ పరిరక్షణ గణపతి


జగిత్యాల: గురుశిష్యులుగా


జగిత్యాల: స్కేటింగ్ చేస్తున్న గణనాథుడు


సిరిసిల్లలో మగ్గం నేస్తున్న వినాయకుడు


సుల్తానాబాద్‌లో పూజలు


గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని మండపంలో పూజలు చేస్తున్న ఆర్టీసీ ఛైర్మన్ సత్యనారాయణ


మంథనిలో గణపతికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మధుకర్


కరీంనగర్: గంజ్‌లో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్ తదితరులు


పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి పూజలు


మల్యాలలో డోలు కొడుతున్న గణపతి


కరీంనగర్: లక్ష్మీనగర్‌లో మట్టి వినాయకుడు


కరీంనగర్: కమాన్ వద్ద...


జగిత్యాల: హనుమాన్‌వాడలో మూషికంతో ఆటలు

ఏఆర్ కానిస్టేబుల్ బలవన్మరణం

● తుపాకీతో కాల్చుకొని అఘాయిత్యం ● 26 రోజుల కిందట ఏఆర్‌కు బదిలీ..


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసు యూనిఫారం ధరించాడు.. ఉద్యోగానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పాడు.. ఎస్కార్టు విధులు ఉండటంతో తుపాకీ తీసుకున్నాడు.. విధులకు వెళ్లకుండా తూటాకు బలై తిరిగిరాని లోకానికి వెళ్లాడు కరీంనగర్ ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ చంద్రయ్యగౌడ్.. ఆర్థికంగా, కుటుంబ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకున్నా.. ఏమైందో ఏమో కట్టుకున్న భార్య, పిల్లలను అనాథలను చేసి తనువు చాలించాడు. కరీంనగర్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. కరీంనగర్ రేంజ్ డీఐజీ సి.రవివర్మ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కరీంనగర్ సీపీ వి.బి కమలాసన్‌రెడ్డి వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండలం బావుపేటకు చెందిన దూలం చంద్రయ్యగౌడ్(44) 1995లో పోలీసుశాఖలో ఏఆర్ కానిస్టేబుల్‌గా నియామకమయ్యాడు. కరీంనగర్‌లో ఉద్యోగం కావడంతో రాంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. చాలా రోజులు గన్‌మెన్‌గా పనిచేసి కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌కు బదిలీపై వెళ్లాడు.. ఆరు సంవత్సరాలు విజిలెన్స్‌లో పనిచేసి ఈనెల 1న తిరిగి ఏఆర్ విభాగంలో రిపోర్టు చేశాడు. అప్పటి నుంచి విధులకు సక్రమంగానే వెళ్తున్నాడు. శనివారం ఉదయం జిల్లా కారాగారంలోని ఖైదీలను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లాల్సి ఉండగా చంద్రయ్యకు ఎస్కార్టు విధులు కేటాయించారు. ఇంటి నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు కమిషనరేట్ కేంద్రంలోని ఆయుధాగారానికి చేరుకున్నాడు. తుపాకీ (ఎస్ఎల్ఆర్) తీసుకుని తన ద్విచక్రవాహనం వద్దకు వెళ్లి కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడికి సమీపంలోని కానిస్టేబుల్ శ్రీధర్, హోంగార్డు రమేష్ చూసి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే కరీంనగర్ డీఐజీ సి.రవివర్మ, సీపీ కమలాసన్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను సమీపంలోని కానిస్టేబుల్, హోంగార్డుల ద్వారా తెలుసుకున్నారు. చంద్రయ్య కొన్ని రోజుల కిందటి నుంచి మానసికంగా కుంగిపోయి చికిత్స పొందుతున్నాడని, నగరంలోని ఒకటో ఠాణాలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.


సంఘటన స్థలంలో బుల్లెట్

స్పష్టత లేని కారణాలు : చంద్రయ్యకు ఆర్థికంగా, కుటుంబ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. ఆరు సంవత్సరాలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో పనిచేసి 26 రోజుల క్రితం ఏఆర్‌కు బదిలీపై రావడం వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయి..? విజిలెన్స్‌లో పనిచేస్తున్నట్లు ఏమైనా ఆరోపణలు ఎదుర్కొన్నాడా..? చంద్రయ్య మానసికంగా కుంగిపోయి చికిత్స పొందుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. మానసికంగా ఎందుకు కుంగిపోయాడు..? ఆత్మహత్య చేసుకోవాల్సినంత కష్టం ఏం వచ్చిందో.. కారణాల్లో స్పష్టత లేదు

విషాద ఛాయలు : కానిస్టేబుల్ చంద్రయ్య ఆత్మహత్య విషయం తెలుసుకున్న అతని తల్లి రాయమల్లవ్వ, భార్య కృష్ణవేణి, కూతురు రవిణ, బంధువులు కమిషనరేట్ కేంద్రానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న చంద్రయ్య మృతదేహాన్ని చూసి బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. చంద్రయ్యను తలుచుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు విలపించిన తీరుతో కమిషనరేట్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కానిస్టేబుల్ మృతికి సంతాపం

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్య శనివారం మృతిచెందడంతో జిల్లా పోలీస్ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేందర్, కార్యదర్శి తుల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు సీహెచ్ సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రవికాంత్, కార్యవర్గ సభ్యులు పండరిలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




గౌరవ వందనం సమర్పిస్తున్న పోలీసులు

ఆసిఫ్‌నగర్‌లో విషాదం

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : తుపాకీతో ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ చంద్రయ్య స్వగ్రామం కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్(బావుపేట)లో శనివారం విషాదం నెలకొంది. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని గ్రామంలోని ఇంటికి తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. సాయంత్రం గ్రామ శివారులో వేములవాడ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్సై శ్రీశైలం, సిబ్బంది పాల్గొని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. శవయాత్రలో గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ శవయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపి నివాళులర్పించారు.

బంగారానికి మెరుగుపెడతామని మోసం

● ఆరున్నర తులాల బంగారాన్ని ఎత్తికెళ్లిన దుండగులు ● ఆందోళన చెందుతున్న గ్రామస్థులు

మానకొండూర్, న్యూస్‌టుడే: బంగారానికి మెరుగు పెడుతామని నమ్మించి, ముగ్గురు మహిళలకు చెందిన ఆరున్నర తులాల బంగారాన్ని గుర్తుతెలియని దుండగులు ఎత్తికెళ్లిన సంఘటన శుక్రవారం మధ్నాహ్నం మానకొండూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు... గ్రామానికి చెందిన చిర్ర కొమురమ్మ ఇంటికి ఇద్దరు గుర్తుతెలియని దుండగులు వచ్చి పూజా సామగ్రిని శుభ్రం చేస్తామని చెప్పారు. అందుకు ఇంట్లో అద్దెకు ఉన్న మమత అనే మహిళ ముందుగా ప్రమిద, వెండి గొలుసులు ఇవ్వడంతో వాటిని శుభ్రం చేసి ఇచ్చారు. తర్వాత బంగారానికి కూడా మెరుగులు పెడుతామని చెప్పడంతో నమ్మిన ఆమె ఒక తులం బంగారం గొలుసు, ఉంగరం ఇచ్చారు. తర్వాత అక్కడే కూర్చున్న కొండపురం కనుకమ్మ వద్దకు వెళ్లి మెడలోని మూడున్నర తులాల పుస్తెల తాడుకు మెరుగు పెడుతామని నమ్మించి తీసుకున్నారు. అనంతరం కనుకమ్మ కూతురు కొమురమ్మ వచ్చి తన మెడలోని తులం బంగారం గొలుసును ఇచ్చింది. ముగ్గురి మహిళలకు చెందిన బంగారాన్ని ఓ టిఫిన్ బాక్స్‌లో తమతో తీసుకువచ్చిన పౌడరును వేసి కలిపారు. మమతను పసుపు తెమ్మని చెప్పడంతో ఆమె ఇంట్లోకి వెళ్లగానే బంగారాన్ని జేబులో వేసుకున్నారు. పసుపు తెచ్చిన తర్వాత బాక్స్‌లో వేసి, పది నిమిషాల తర్వాత చూడాలని అక్కడ నుంచి ఉడాయించారు. దూరంలో పెట్టిన ద్విచక్రవాహనంపై పరారయ్యారు. పది నిమిషాల తర్వాత చూడగా అందులో బంగారం కన్పించలేదు. దీంతో మోసపోయామని బాధితులు లబోదిబోమన్నారు. సమాచారం తెలుసుకున్న తిమ్మాపూర్ రూరల్ సీఐ కరుణాకర్‌రావు, ఎస్సై ఇంద్రాసేనారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. వేలి ముద్రలను తీసుకున్నారు. బాధితురాలు మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామంలోని మూడు స్థలాల్లోని సీసీ పుటేజీలను పరిశీలించారు. అందులో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు దుండగులను గుర్తించాలని కోరడంతో వారేనని మమత చెప్పారు. దీంతో ఎస్సై పలు కోణాల్లో విచారిస్తున్నారు. వీరే రెండు రోజుల కిందట తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లిలో చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.


బాధితులు వీరే...


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్

పాఠశాల బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

మెట్‌పల్లి పట్టణం, న్యూస్‌టుడే: మెట్‌పల్లిలో కురిసిన భారీ వర్షానికి మురుగుకాలువలు పొంగిపొర్లడంతో, కాలువలు సరిగా లేని చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం పాఠశాలలకు వెళ్లే బస్సులకు ఇబ్బందులు తలెత్తాయి. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల బస్సు విద్యార్థులతో రాంనగర్-సుల్తాన్‌పుర రహదారి నుంచి వెళ్తుండగా, మధ్యలో ఓ మురుగుకాలువపై వర్షంతో ఏర్పడిన గుంతలో బస్సు టైరు ఇరుక్కుని ఒక వైపుకు ఒరిగింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న విద్యార్థులు భయాందోళనలు చెందారు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మరో బస్సును రప్పించి, విద్యార్థులను మరో బస్సులో ఎక్కించి పాఠశాలకు పంపించడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం బస్సును అష్టకష్టాలు పడి బయటకు తీశారు. ఇలాంటి కాలువలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలో టైరు ఇరుక్కుని పక్కకు ఒరిగిన బస్సు

ద్విచక్రవాహన చోరీ కేసులో నిందితుడి అరెస్టు

శంకరపట్నం,న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగట్టులో ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడిని కేశవపట్నం పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఎస్సై శ్రీను పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, నిందితుడి అరెస్టని చూపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని చర్లపల్లెకు చెందిన ఉడిగె రాజు పాత నేరస్థుడు. ఈ నెల 24న కొత్తగట్టు గ్రామంలో మీస భీరయ్య తన ఇంటిముందు నిలిపిన ద్విచక్ర వాహనాన్ని పట్ట పగలే ఎత్తుకెళ్లాడు. పోలీస్ స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న క్రమంలో శనివారం ఉదయం మొలంగూర్ అడ్డరోడ్డు వద్ద రాజు అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకున్నారు. ఠాణాకు తరలించి, విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితుడిని హుజురాబాద్ కోర్టులో హాజరు పరచినట్లు ఎస్సై వివరించారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ జయశంకర్, సిబ్బంది వేణుగోపాల్, రవికుమార్ పాల్గొన్నారు.


రాజు అరెస్టు చూపుతున్న ఎస్సై శ్రీను

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

తెల్లవారుజామున మంటలు అంటుకుని దుర్మరణం

బుగ్గారం, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో మంటలు అంటుకుని చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన ఘటన బుగ్గారం మండలం వెల్గొండలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లోనే ఉన్న ఆమె మనవరాలు ప్రమాదం నుంచి బయటపడింది. ధర్మపురి సీఐ శ్రీనివాస్, గ్రామస్థుల కథనం ప్రకారం వెల్గొండ గ్రామానికి చెందిన జెల్ల లస్మమ్మ(80) స్థానికంగా ఓ ఇంట్లోని గదిలో అద్దెకుంటోంది. ఆమె కోడలు మృతి చెందడం, కొడుకు దుబయిలో ఉండటంతో మనవరాలు రమ్య కూడా ఆమెతో పాటే ఉంది. శుక్రవారం ఎప్పటిలాగానే ఇద్దరూ నిద్రించగా శనివారం తెల్లవారుజామున 4 గంటలకు లస్మమ్మ నిద్రిస్తున్న మంచానికి మంటలు అంటుకున్నాయి. మంటలను తాళలేక లస్మమ్మ ఆరుబయటికి వచ్చింది. పక్కనే నిద్రిస్తున్న రమ్య మంటలను గుర్తించి బయటకు రావడంతో ప్రమాదం నుంచి బయటపడింది. అనంతరం 108 వాహనానికి ఫోన్ చేసింది. ఇదే సమయంలో చేపల వేటకు వెళ్తున్న గ్రామానికి చెందిన పోచయ్య, రాజేష్ లస్మమ్మను 108 వాహనంలో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లస్మమ్మ కొద్ది సేపటికే మృతి చెందింది. కాగా మొదట విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా.. అన్న కోణంలో పలువురు అనుమానం వ్యక్తం చేయగా విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి షార్ట్ సర్క్యూట్ కాదని తేల్చారు. ముందుగా గొల్లపల్లి ఎస్సై ఉపేంద్రచారి సంఘటనపై విచారణ నిర్వహించారు. అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ శ్రీనివాస్ కిరోసిన్ వాసనను గుర్తించి కిరోసిన్‌తో మంటలు అంటుకొన్నట్లు పలు ఆనవాళ్లను గుర్తించారు. కాగా లస్మమ్మది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

సబ్ జూనియర్ జూడో పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు జూడో ఎంతగానో ఉపయోగపడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక అన్నారు. శనివారం నగరంలోని సాయి మానేరు ఉన్నత పాఠశాలలో జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సబ్-జూనియర్ జూడో పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనర్ హాజరై క్రీడా పోటీలను ప్రారభించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో ఏదో ఒక క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు. అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకొని నడుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జూడో సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారరీక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. రెండు సంవత్సరాల కింద మానేరు విద్యా సంస్థ ఆధ్వర్యంలో జూడో అకాడమీని ప్రారంభించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అసోసియేషన్ కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం బాధ్యులు టి.రమేశ్‌రెడ్డి, సి.ఎ.నిరంజనాచారి, బి.మధుసూదన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సి.పి.జాన్సన్ వ్యాయామ ఉపాధ్యాయులు రవిమాత్రే, రమణా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా శాఖ ఆధ్వర్యంలో ...

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే : యువజన, క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న నిర్వహించనున్న క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల 27, 29 తేదీల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి డీవైఎస్‌వో ఎన్.సిద్దారెడ్డి తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఏటా జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నగర స్థాయిలో 27న హాకీ, 29న బాస్కెట్‌బాల్, కనోయింగ్, కయాకింగ్, జిమ్నాస్టిక్స్, జూడో, ఈత, రెజ్లింగ్, యోగా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు పోటీలు జరిగే తేదిల్లో ఉదయం 9 గంటలకు స్థానిక అంబేడ్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని సూచించారు.

పెటా సంఘం ఆధ్వర్యంలో : మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈనెల 29న వ్యాయామ ఉపాధ్యాయ విద్యా సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రవి, ఎ.శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో చదువుతున్న అండర్-17 బాలబాలికలకు అథ్లెటిక్స్, కబడ్డీ, బాలురకు వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించడంతో పాటు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు ఆయా పాఠశాలల నుంచి జనన ధ్రువీకరణ పత్రంపై ఫొటోతో ప్రధానోపాధ్యాయులు సంకతంతో 29న ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.



ఎగువ మానేరుకు వరద నీరు

నర్మాల(గంభీరావుపేట) న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరులోకి కామారెడ్డి జిల్లాలోని పల్వంచ వాగు వరద నీరు శనివారం ఉదయం నుంచి భారీ స్థాయిలో చేరింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వాగుపై ఉన్న వంతెనపై నుంచి నీరు వస్తోంది. ప్రస్తుతం జలాశయంలో 9 అడుగులున్న నీటి మట్టం ఆదివారం వరకు 10 అడుగులకు చేరుకుంటుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

మా పోరాట ఫలితమే.. నేటి పరిహారం

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి



జగిత్యాల: ప్రాజెక్టులకు అవసరమైన భూములకు జీవో 123 ప్రకారం ఎకరాకు కేవలం రూ. 5 లక్షలు ఇస్తామంటే ఆందోళన చేశామని, తమ పోరాట ఫలితంగానే ప్రస్తుతం సేకరిస్తున్న భూములకు రూ. 10 లక్షల చొప్పున ఇస్తున్నారని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో లక్ష కోట్లతో ప్రాజెక్టులు నిర్మిస్తామంటున్న ప్రభుత్వం భూసేకరణకు ఎకరానికి రూ.20లక్షల పరిహారం ఇచ్చినా అదనంగా రూ. వెయ్యి కోట్ల భారం పడదన్నారు. 2008-09లో మధ్య మానేరు భూనిర్వాసితుల పక్షాన కొట్లాడిన విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్... 2013లో కేంద్రం ఆమోదించిన భూసేకరణ చట్టాన్ని బలపరిచిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. అధికారం ఉంది కదా. . అని ఏది మాట్లాడినా నడుస్తుందనుకుంటే మంచిదికాదని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తారన్నారు. సమైక్య పాలనలో రాష్ట్రంలో 60 ఏళ్ల కాలంలో రూ.60వేల కోట్ల అప్పులుంటే కేసీఆర్ పాలనలో కేవలం మూడేళ్ల కాలంలో రూ.60వేల కోట్ల అప్పులు చేశారని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం మోపితే చూస్తే ఊరుకోమని రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతిపక్షనేతగా మెరుగైన సూచనలిస్తానన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు 90 శాతం పనులు తమ హయాంలో జరిగి ఎన్టీపీసీ, డీ83కి నీరందించామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు తాము ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని కేవలం రీడిజైన్‌తో పేరు మార్చారని ఇప్పటికి 70 శాతం తమ ప్రతిపాదనలలోని పనులే ఉన్నాయన్నారు. దానిలో భాగమైన 6, 7, 8 ప్యాకేజీలు ఎల్లంపల్లి నుంచి మధ్య మానేరుకు నీరు తరలించే పనులు 75 శాతం పూర్తయ్యాయని జగిత్యాల జిల్లాతోపాటు మెదక్ జిల్లాకు నీరందించే 21, 22 ప్యాకేజీలు, నిర్మల్, ముథోల్ ప్రాంతానికి నీరందించే 27, 28 ప్యాకేజీలు గతంలోనే టెండర్లు జరిగాయని వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాలకు నీరందించే 9, 10 ప్యాకేజీలు దానిలోనివేనని గతంలో పనులు పొందిన సంస్థలే ఇప్పుడూ చేస్తున్నాయన్నారు. వైఎస్ పాలనలో జలయజ్ఞం.. ధనయజ్ఞమన్న నేతలు ఇప్పుడేమంటారని ప్రశ్నించారు.

ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు 29న

కరీంనగర్ (గణేశ్‌నగర్) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈక్విటీ గ్రూప్, హైదరాబాద్‌లో పని చేసేందుకు ఈనెల 29న ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సీహెచ్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఫార్మసీ, బీ ఫార్మసీ విద్యార్హత గల పురుషులకు ప్రొడక్షన్ కెమిస్ట్ ఉద్యోగాలు, ఐటీఐ ఎలక్ట్రిషన్ అర్హత గల వారికి ఎలక్ట్రిషియన్, ఎస్సెస్సీ చదివిన వారికి సెక్యూరిటీ గార్డు వంటి ప్రైవేటు ఉద్యోగాలున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 29న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న జిల్లా ఎంప్లాయ్‌మెంటు కార్యాలయంలో హాజరుకావాలన్నారు. అభ్యర్థులు తమ వెంట బయోడేటా, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని సూచించారు.

ఈఈపై చర్యలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు

పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ సత్యనారాయణరెడ్డి

వెల్గటూరు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ శాఖలో తనిఖీ, నాణ్యత నియంత్రణ విభాగం సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ దేవి శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకుడైన కార్యనిర్వాహక ఇంజినీర్ రఘువీరారెడ్డిపై విచారణ జరిపి సస్పెన్షన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఇంజినీర్ ఇన్ చీఫ్ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం వెల్గటూరు మండలం ఎండపల్లిలో శ్రీకాంత్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈఈని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి విచారణ జరిపించాలని స్థానికులు, కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు సంబంధించి మరణవాంగ్మూలం లిఖిత పూర్వకంగా లభ్యమైనప్పటికీ శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి జాప్యంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ దృష్టిలో అందరూ సమానమేనని పక్షపాత వైఖరి ఉండదని బదులిచ్చారు. ఆత్మహత్య ఘటనపై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదిలాబాద్ పర్యవేక్షక ఇంజినీర్(ఎస్‌ఈ)ని ఆదేశించారు. ప్రత్యక్షంగా కార్యనిర్వహక ఇంజినీర్‌ను తొలగించే అధికారం తనకు లేదన్నారు. సమగ్ర విచారణ జరిపించి తొలగింపునకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ జాన్ మిల్టన్, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, జగిత్యాల జిల్లా పీఆర్ ఇంజినీర్ మనోహర్‌రెడ్డి, డీఈఈలు రహమాన్, శంకరయ్య, దేవేందర్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం ప్రకాశ్, సర్పంచి గంగాధర్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ముల్కాల్ల గంగారాం తదితరులున్నారు.



స్థానికులు, కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఇంజినీర్ ఇన్ చీఫ్ సత్యనారాయణరెడ్డి

ఎస్సీ వర్గీకరణపై భాజపా హామీని నిలబెట్టుకోవాలి

కరీంనగర్ (మంకమ్మతోట), న్యూస్‌టుడే : కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేపడుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా మారిపోస ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక పాత్రికేయుల భవనంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లోనే వర్గీకరణ అంశాన్ని తేల్చుతామని, మూడేళ్లు దాటుతున్నా పరిష్కరించ లేదన్నారు. ఇక రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక హామీలిచ్చినా.. అమల్లో మాత్రం జాప్యం జరుగుతోందన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ సహా రెండు పడక గదుల నిర్మాణం, రాయితీ రుణాలు అమలయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో దళితులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని, దళితుల సమస్యలపై విస్తృత స్థాయిలో చర్చించడానికి సెప్టెంబర్ 2న సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మారిపోస రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు రామన్న, గుర్రాల శ్రీనివాస్, కాదాసు థామస్, సారంగం, రాజేందర్, సుంకపాక ప్రభు, చంద్రయ్య, వి.శ్రీనివాస్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మారిపోస రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

అవివాహితులకు అపూర్వ అవకాశం

తెలంగాణచౌక్ : ఈనాడు పెళ్లిపందిరి.నెట్ సామాజిక వర్గాల వారీగా ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తోంది. అవివాహితులైన అన్ని కులాల యువతీ, యువకుల కోసం ఈ రోజు ఉచిత రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించింది. ఆసక్తికగల యువతీ, యువకులు, వారి తల్లిదండ్రులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 05:30 గంటల వరకు సంప్రదించవచ్చు. వరుడు, లేదా వధువుకు సంబంధించిన కార్డు సైజు ఫొటో, ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్) తప్పక తీసుకురాగలరు. నిరంతర ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరుకునే వారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభిస్తాయి.

చిరునామా : ఈనాడు కార్యాలయం, 1వ అంతస్తు, అంజనీ మహిళా కో-ఆపరేటివ్ సూపర్ బజారు లిమిటెడ్, వెంకటేశ్వరస్వామి గుడి పక్కన, కరీంనగర్, ఫోన్ నెం: 8008551132.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భగత్‌నగర్ : వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య, అభివృద్ధి, శిక్షణ కేంద్రం(బీసీ స్టడి సర్కిల్)లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్(ప్రిలిమినరీ) కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తి గలవారు ఈనెల 28లోగా హైదరాబాద్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపిక కోసం ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారని, ఈ పరీక్ష 10-09-2017న ఉంటుందన్నారు. ఆటవీ శాఖ ఉద్యోగాలైన ఫారెస్టు రేంజ్, ఫారెస్టు సెక్షన్, ఫారెస్టు బీట్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు కరీంనగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఈనెల 31లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్ http:///tsbc-studycircles.cgg.gov.in దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కరీంనగర్ స్టడీ సర్కిల్ కార్యాలయం, 0878-2268686 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ-I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.

★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మెటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ

SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలాలంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

Qualification = యోగ్యత
నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!


- **పి.వి.రమణకుమార్,** చిలకలూరిపేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

జమ్మికుంటలో 4.2 సెంమీల వర్షం

కలెక్టరేట్, న్యూస్‌టుడే : రెండు రోజులుగా జిల్లా అంతటా వర్షం కురుస్తోంది. పలుచోట్ల మోస్తారు వర్షం కురియగా కొన్ని చోట్ల భారీవర్షం కురిసింది. జమ్మికుంటలో 4.2 సెంమీల వర్షపాతం నమోదవగా హుజూరాబాద్‌లో 2సెంమీల వర్షం కురిసింది. వీణవంకలో 1.6సెంమీల వర్షం పడగా సైదాపూర్, రామడుగు, గంగాధర మండలాల్లో ఒక సెంమీ వర్షం పడింది. కరీంనగర్, మానకొండూరు, తిమ్మాపూర్, చిగురుమామిడి, శంకరపట్నం మండలాల్లో మోస్తారు వర్షం కురిసింది. రోజుల తరబడి ముసురు కురిసినా.. అడపాదడపా వర్షం పడినా కావాల్సినంత వర్షం అంతంతే.. మరో నెల రోజులైతే ఖరీఫ్ ముగియనుండగా చెరువులు నిండకపోవడం వరి పంటకు తీరని లోటు ఏర్పడుతోంది. శంకరపట్నం, మానకొండూరు, తిమ్మాపూర్, రామడుగు మండలాల్లో లోటు వర్షపాతమే ఉండటంతో పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు ప్రతికూలంగా మారింది. సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో సాధారణానికి మించి వర్షపాతం నమోదైంది. గంగాధర, చొప్పదండి, కరీంనగర్, హుజూరాబాద్, వీణవంక, జమ్మికుంట మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీపీఓ కార్యాలయం వెల్లడించింది.

స్వగ్రామం చేరిన వలసజీవి మృతదేహం


చిన్నరాములు (దాచిన చిత్రం)

మల్కపేట (కోనరావుపేట), న్యూస్‌టుడే: ఉన్న ఊరిలో ఉపాధి కర్వై బతుకుదెరువు నిమిత్తం అప్పులు చేసి ఏడారి దేశం వెళ్లిన వలసజీవి విఘతజీవిగా మారిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం మల్కపేటకు చెందిన గోపు చిన్నరాములు(48) గత ఆరేళ్లుగా బతుకుదెరువు నిమిత్తం సౌదీ అరేబియా వెళుతున్నాడు. అజాద్ వీసాపై పని చేస్తున్నాడు. ఇదే క్రమంలో జులై 11న గుండెపోటుతో మృతి చెందాడు. స్నేహితుల ద్వారా కుటుంబ సభ్యులకు ఆలస్యంగా తెలిసింది. ఎట్టకేలకు మృతదేహం స్వగ్రామం చేరటంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతునికి ఇద్దరు కూతుర్లు కాగా పెద్ద కూతురు స్రవంతికి వివాహమైంది. మృతునికి భార్య అంతవ్వ, చిన్నకూతురు ప్రియాంక ఉన్నారు. మృతుడు అజాద్ వీసా కల్గి ఉండటంతో మృతదేహం స్వగ్రామం రావటానికి నెలన్నర సమయం పట్టింది. నిరుపేద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కొలనూర్ సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రయ్యగౌడ్, మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడు పల్లం సత్తయ్య తదితరులు కోరుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ. 6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ. 2:00)
ఆయుష్ (మ. 2:30)
అందరికి ఆరోగ్యం (మ. 3:00)
బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా. 9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రిప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసాబ్స్ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రిప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి టీవీ — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్త మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

హెచ్‌బీఓ — ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

స్టార్ మూవీస్ — ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, రాత్రి:07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

డబ్ల్యూబీ — ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా — ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.

నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.

తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడి దోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.

ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు

మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.

దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి

ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది

మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80-100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు

చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.

ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.

భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమిపై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.

కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.

కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు.

పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.

ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

అరవై రోజులు... ఇరవై గంటలు

ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి శిక్షణ
డిజిటల్‌వైపు అడుగులు
ఈలెర్నింగ్‌పై ఆసక్తి చూపుతున్న ఉద్యోగులు

బోయినపల్లి, న్యూస్‌టుడే

రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంది. ఇందులో నైపుణ్యం సాధించినప్పుడే ఉద్యోగులు కూడా ప్రజలకు సుపరిపాలన అందించడానికి అవకాశం ఉంటుంది. లేకుంటే ప్రభుత్వం కార్యాలయాల్లో సాంకేతికను పెంచినప్పటికీ ప్రయోజనం ఉండదు. సకాలంలో పని చేయలేక ప్రజలకు సమాధానం ఇవ్వలేని పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఉద్యోగులు తమలోని నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈలెర్నింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. దేశంలో ఆరు రాష్ట్రాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా అందులో తెలంగాణ ఒకటి. రాష్ట్రంలో తొమ్మిది వేల మంది ఉద్యోగులకు ఈ శిక్షణ ఇస్తున్నారు. కింద స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకూ ఇందులో పాల్గొంటున్నారు. వారు కలిసి పనిచేసే విధానం, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడం, ఇతర అంశాలపై అన్ని శాఖల్లోని ఫ్రంట్‌లైన్ అధికారులను (డీఆర్వో నుంచి ప్రధానోపాధ్యాయుల వరకు) ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్యోగులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసీ షేక్ యాస్మిన్ బాషా; హాజరైన ఉద్యోగులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం నేషనల్ ట్రైనింగ్ పాలసీని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, పశ్చిమబంగ, తమిళనాడు, హరియాణా, అసోం రాష్ట్రాలు ఈలెర్నింగ్ కార్యక్రమానికి ఎంపిక చేసిన వాటిలో ఉన్నాయి. ఒక్కో జిల్లా నుంచి గెజిటెడ్ స్థాయితోపాటు ఫ్రెంట్‌లైన్ అధికారులు మూడు వందల మందిని గుర్తించి శిక్షణ ఇస్తున్నారు. రోజుకు వంద మంది ఉద్యోగుల చొప్పున మూడు రోజులు శిక్షణ కొనసాగుతుంది. రాష్ట్రంలో సుమారు 9 వేల మంది ఉద్యోగులకు ఆయా జిల్లాల్లో సమయం ఆధారంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు వందల మంది ఉద్యోగులకు బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లిలోని ఈలెర్నింగ్ కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు.

శిక్షణ దేనిపైనంటే....

ప్రతి ఉద్యోగి పని ఒత్తిడిని అధిగమించడం, కార్యాలయానికి వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా సమాధానం చెప్పడం, కింది స్థాయి సిబ్బందితో పని చేయించడం, పైఅధికారులకు సమాధానం చెప్పే విధంగా ఉండటం, సమయం ప్రకారం పనులు చేయడం, సమాజంలో ఎలా ఉండాలి వంటి పదిహేను అంశాలను పొందుపర్చారు. పది హేను అంశాలకు సబ్ మాడ్యూల్స్ చేర్చారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రెండు రోజులు శిక్షణ పొందిన బృందం జిల్లాలోని ఎంపిక చేసిన ఉద్యోగులకు శిక్షణ ఇస్తుంది. మొదటగా ప్రతి అంశాన్ని ప్రొజెక్టర్ ద్వారా వివరించిన అనంతరం ప్రతి ఉద్యోగికి ఐడీ, పాస్‌వర్డ్ ఇస్తున్నారు. శిక్షణలో భాగంగానే రెండు అంశాలు (మాడ్యూల్స్) పూర్తి చేయాల్సి ఉంటంది.

అంశాలు ఇవే

1) గోల్ సెట్టింగ్ 2) పర్సనల్ అండ్ ఆర్గనైజేషనల్ వాల్యూస్ 3) టైం మేనేజ్‌మెంట్ 4) స్ట్రెస్ మేనేజ్‌మెంట్ 5) లీడర్‌షిప్6) టీం బిల్డింగ్ 7) ప్రాబ్లమ్ సాల్వింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ 8) కమ్యూనికేషన్ ఫర్ సిటిజన్ సెంట్రిసిటీ 9) కన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ 10) ఎమోషనల్ ఇంటలిజెంట్ 11) పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ ఎఫెక్టివిటీస్ 12) మోటివేషన్ 13) రైట్ టూ ఇన్‌ఫర్‌మేషన్ 14) ఆఫీస్ ప్రొసెడ్యూర్ 15) ఫైనాన్స్ అండ్ అకౌంట్.

పూర్తి చేయకపోతే...

పదిహేను అంశాలకు సంబంధించి ఉద్యోగులు ఏ సమయంలో ఎప్పుడైన, ఎక్కడైనా తమకు కేటాయించిన ఐడీ, పాస్‌వర్డ్ ఆధారంగా అంతర్జాలంలో డీవోపీటీ సైట్‌లోకి లాగిన్ అయి తమ శిక్షణ పూర్తి చేసుకోవచ్చు. ఒకసారి ఉద్యోగి తన ఐడీ పాస్ వర్డ్‌తో లాగిన్ కాగానే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో రికార్డు అవుతుంది. ఇందుకు ఉద్యోగులకు అరవై రోజుల వ్యవధిలో ఇరవై గంటల సమయాన్ని కేటాయించారు. ఒకవేళ నిర్ణీత సమయంలో ఉద్యోగి పది హేను అంశాల్లో ఏ ఒక్క అంశంపైనా తన శిక్షణ పూర్తి చేయకపోతే వెంటనే సంబంధిత కన్వీనర్ బృందానికి సమాచారం వస్తుంది.

ప్రతి అంశంపై అవగాహన

దార ప్రసాద్, తహసీల్దారు బోయినపల్లి



ఈలెర్నింగ్ శిక్షణ కార్యక్రమం వల్ల ఉద్యోగికి సమయం ఆదా కావడంతో పాటు పదిహేను రకాల అంశాలను చదవడం వల్ల ప్రతి అంశంపై అవగాహన ఏర్పడుతుంది. గతంలో ఏదో ఒక ప్రాంతంలో వారం పది రోజులు శిక్షణ ఇవ్వడం వలన ఉద్యోగి అక్కడే ఉండాల్సి ఉండేది. ఈలెర్నింగ్ వలన మనం ఉన్న చోట నుంచే అరవై రోజుల్లో ఇరవై గంటల సమయంలో శిక్షణ పూర్తి చేయవచ్చు. డిజిటల్ వైపు అడుగులు తీస్తున్న తరుణంలో ఈలెర్నింగ్ శిక్షణ ఉద్యోగులకు చాలా ఉపయోపడుతుంది.

గత శిక్షణలకు భిన్నంగా ఉంది

ఆకుల రాజు, ఏఎస్‌వో, కోనరావుపేట



గతంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలకు ఈలెర్నింగ్ శిక్షణ భిన్నంగా ఉంది. పదిహేను అంశాలపై కన్వీనర్, శిక్షణ బృందం సభ్యులు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వంతోపాటు వృత్తిలో నైపుణ్యం మెరుగుపర్చుకోవడం బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించేందుకు శిక్షణ తోడ్పడుతుంది.

ప్రతి ఒక్కరికి ఉపయోగపడే అంశాలు

- వంశీకృష్ణ, వ్యవసాయాధికారి



పది హేను అంశాలు(మ్యాడుల్స్) ప్రతి ఒక్కరికి ఉపయోగపడేవి ఉన్నాయి. ఏదైన పని చేస్తున్న సమయంలో లక్ష్యం చేరుకోగలమా లేదా, మానసిక ఒత్తిడి అధిగమిచండం ఎలా? మొదలు పెట్టిన పనిని నిర్దిష్టమైన సమయంలో ఏవిధంగా పూర్తి చేయడం అంశాలు ఉన్నాయి. వీటితోపాటు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు కొనసాగుతుండటంతో కంప్యూటర్ పరిజ్ఞానం సమాచారాన్ని పొందుపర్చడం, వివిధ శాఖల వెబ్‌సైట్స్ గురించి వివరించారు. కంప్యూటర్, అంతర్జాలం పరిజ్ఞానం లేనివారికి ఉపయోగపడుతుంది.

ఉద్యోగులకు చక్కని అవకాశం

- రాజు, ప్రణాళిక అధికారి, ఈ లెర్నింగ్ కన్వీనర్



ఉద్యోగులు తమలోని నైపుణ్యాలను మెరుగు పర్చుకోవడానికి ఈలెర్నింగ్ శిక్షణ కార్యక్రమం చక్కని అవకాశం. కేడర్‌తో సంబంధం లేకుండా ప్రతి అధికారి శిక్షణ పొందారు. ఉద్యోగ బాధ్యతలు ఎలా సమర్థంగా నిర్వహించాలి, సిబ్బంది ఉన్నతాధికారులతో ఎలా ఉండాలి, ప్రజలతో సంబంధాలు కొనసాగించడం వంటి అనేక అంశాలు నేర్చుకోవచ్చు. అంతర్జాలంలో ఏ సమయంలోనైన ఉద్యోగి ఇచ్చిన ఐడీ పాస్‌వర్డ్‌తో పదిహేను అంశాలను ఇరవై గంటల సమయం, అరవై రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: మండల సమాఖ్యలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కేకే. మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట మండల సమాఖ్య ఉద్యోగుల 11వ రోజు దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల సమాఖ్య ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాఖ్యలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లను ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.18,500 అందించాలన్నారు. అటెండర్లను నెలకు రూ.10,500 వేతనం చెల్లించాలన్నారు. ఆరోగ్య భద్రత, ఆరోగ్య భీమా, ఆరోగ్యకార్డులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైరనేని రాము, కేకే విద్యార్థిసేన నాయకులు, మండల సమాఖ్య ఉద్యోగులు శ్రీనివాస్, కళ్యాణి, లక్ష్మీ, సునీత, సంతోష, కవిత, నరేష్ పాల్గొన్నారు.